www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 323 ఆదివారం, ఆగష్టు 03, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



## దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం
# కృషి

సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే సాధ్యం

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్

పదవులను త్యాగం చేసిన ఘనత సోనియాది

రాహుల్‌ను ప్రధానిని చేస్తామని తెలంగాణ పక్షాన హామీ

75 ఏళ్ల నిబంధన పెట్టినా పదవి వదలని నేత మోడీ

మోడీని గద్దెదించడం కేవలం రాహుల్‌కు మాత్రమే సాధ్యం

కాంగ్రెస్ న్యాయ సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,ఆగస్ట్2:** దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని అన్నారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్‌జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్ర్యం తర్వాతే వచ్చాయని తెలిపారు. ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి. ఎన్నికల్లో ఓడినా,గెలిచినా ప్రజల మధ్యే ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని,11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించ ట్లేదని అన్నారు. వక్ర మార్గంలో ఉన్న నేతలను రెండు చెంపదెబ్బలు కొట్టయినా దారిలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోంది. మా పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శిస్తున్నారు. 140 ఏళ్ల క్రితం దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం కదం తొక్కింది. ఆంగ్లేయులను ఓడించింది. మిగతా2లో...

# దృఢ సంకల్పానికి పిఎం కిసాన్ సమ్మాన్ నిధే నిదర్శనం

### 20వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

### వారణాసి పర్యటనలో ప్రారంభించిన ప్రధాని మోడీ



**వారణాసి, ఆగస్టు 02:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత మొత్తా న్ని విడుదల చేశారు. సేవాపురిలోని బనౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ విడతను అధికారి కంగా విడుదల చేశారు. ఈసారి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.20,000 కోట్లు మిగతా2లో...

# బనకచర్లపై లోకేశ్‌వి అవగాహన లేని మాటలు

మిగులు జలాల గురించి అప్పడే ఎలా తెలుస్తారు

కెటిఆర్‌తో రహస్య భేటీ తరవాతనే

తెరపైకి బనకచర్ల

డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

సంచలన వ్యాఖ్యలు


2లో

# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

బిజెపికి అనుకూలంగా ఎన్నికల సంఘం పనితీరు

దాని ఆధారాలు తమవద్ద ఉన్నాయి

తాము అధికారంలోకి వచ్చాక దేనినీ వదలం

అధికారులు రిటైర్ అయినా పట్టుకుని శిక్షిస్తాం

కాంగ్రెస్ న్యాయ సమీక్ష సదస్సులో రాహుల్



**న్యూఢిల్లీ,ఆగస్ట్2:** మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు- తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు.ఓ లోక్‌సభ నియోజక వర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడించారు.

మిగతా2లో...

# ఉప ఎన్నికలకు బిఆర్‌ఎస్ శ్రేణులు సిద్ధమవ్వాలి:కెసిఆర్



**/హైదరాబాద్, ఆగస్టు 02:** పార్టీ ఫిరా యించిన ఎంఎల్‌ఎల నియోజకవర్గాల్లో ఉప ఎన్నిక లు ఖాయం అని, ఇప్పటి నుంచే ఎన్నికలకు సన్నద్ధ మవ్వాలని బిఆర్‌ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. శనివారం ఎర్రవెల్లిలోని నివాసంలో కెసిఆర్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. మిగతా2లో...

# కాళేశ్వరం కేసులో కెసిఆర్ పక్కా దోషి

కమిషన్ విచారణలో

అదే తేలింది సొంత లాభం కోసం లక్షకోట్లు వృధా

చేసిన కెసిఆర్

అందుకు మూల్యం చెల్లించక తప్పదు:

పిసిసి చీఫ్



**సంగారెడ్డి, ఆగస్టు 02:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ దోషి అని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెప్పిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృథా చేసి తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చి చెప్పిందని అన్నారు. ఇంజనీర్లు చెప్పింది కేసీఆర్ వినకుండా తన సొంత లాభం మాత్రమే చూసుకున్నారని విమర్శించారు. పాదయాత్రలో భాగంగా శనివారం మిగతా2లో...

# ఢిల్లీకి 50 పర్యటనలు... జీరో ప్రయోజనం: కెటిఆర్



**/హైదరాబాద్, ఆగస్టు 02:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన వల్ల తెలంగాణకు ప్రయోజనం శూన్యంగా ఉందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. కెటిఆర్ తన ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు. గత 20 నెలల్లో సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి 50 సార్లు వెళ్లారని, తెలంగాణకు మాత్రం ప్రయోజనం లేదని చురకలంటించారు. ప్రతి ఢిల్లీ పర్యటనలో తెలంగాణకు ద్రోహం చేయడంతో వెన్నుపోటు పొడుస్తున్నారని, మిగతా2లో...

# బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

☛ 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి చూపాలి ☛కామారెడ్డి డిక్లరేషన్‌కు ఎందుకు కట్టుబడలేదు ముస్లిం రిజర్వేషన్లతో బిసిల కోటాకు గండి ☛ కేంద్రం, బిజెపిలపై నెపం నెట్టి తప్పించుకునే యత్నం ఎంతమంది బిసిలకు పదవులు కట్టబెట్టారో చెప్పాలి ☛ఇందిరాపార్క్ వద్ద సభలో బిజెపి నేతల డిమాండ్



**/హైదరాబాద్, ఆగస్టు 02:** రిజర్వేషన్‌లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై బట్టకాల్చి మీద వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇది బీసీ రిజర్వేషన్ల కోసం కాదని.. ముస్లింలకు మేలు చేసేదని విమర్శించారు. గతంలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. ఇందిరాపార్క్ వద్ద జరిగిన ధర్నాలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ సీఎంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో వందరోజుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని మిగతా2లో...

# మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్

- కెటిఆర్ పరువునష్టం కేసులో క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశం


2లో



# శ్రీశైలానికి కొనసాగుతున్న వరద.. సాగర్ వైపు కృష్ణమ్మ ఉరకలు..!

**/శ్రీశైలం,ఆగస్టు 02:** ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతున్నది. ప్రస్తుతం జలాశయానికి 1,88,021 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుంది. జూరాల ప్రాజెక్టు స్పిల్ వే నుంచి 1,39,132 క్యూసె క్కులు, పవర్ హౌస్ నుంచి మరో 25,843 మిగతా2లో...

ఆదివారం, ఆగష్టు 03, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 2

## దృఢ సంకల్పానికి పిఎం కిసాన్ సమ్మాన్ నిధే నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

బదిలీ అయ్యాయి. ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందు తుంది. అంటే, ఒక్కో విడతలో రూ.2,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయి. అంతకుముందు, జూన్ 18, 2024న, ప్రధానమంత్రి మోదీ నుంచి రూ.9.26 కోట్ల మంది రైతుల ఖాతాలకు సమ్మాన్ నిధిని రిలీజ్ చేశారు. వారణాసి పర్య టనలో భాగంగా మోదీ దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు- శంకుస్థాపన చేశారు. వీటిలో రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్లు సహా రకరకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు వారణాసి ప్రజల జీవితాలను మరింత మెరుగుపరుచనున్నాయి. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచబోతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులు రైతుల జీవితాలు, గ్రామీణ భారతాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఈ కర్యక్రమంలో సిఎం యోగి తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవ్వాలి:కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలు, ఎన్నికలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేందుకు బిఆర్ఎస్ శ్రేణులు గట్టిగా కృషి చేయాలన్నారు. బనకచర్ల ప్రాజెక్టును నిర్మించి తీరుతామని ఎపి సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ చేసిన వ్యాఖ్యలపై సిఎం రేవంత్ మౌనంగా ఉండటాన్ని ఎండగట్టాలని కెసిఆర్ పేర్కొన్నారు.

## కాళేశ్వరం కేసులో కెసిఆర్ పక్కా దోషి

(మొదటి పేజీ తరువాయి)

ఆందోలు మండలం సంగుపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. తనకి ఇష్టం ఉన్న చోట కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. రెండే పిల్లర్లు కుంగాయని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని...ఇది సామా న్య విషయమా..? అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కారు రేస్‌లో మాజీ మంత్రి కేటీఆర్ అవినీతికి పాల్పడలేదా..? అని నిలదీశారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వాళ్లు కక్కక తప్పదని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. మాజీ సిఎం కెసిఆర్ సొంత లాభం మాత్రమే చూసుకున్నారని తెలిపారు. కెసిఆర్ దోషి అని కాళేశ్వరం కమిషన్ తేల్చిందని అన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్న నియోజక వర్గాల్లో ఇబ్బందులు ఉన్నాయని, ప్రతిపక్షాల కుట్రల వల్ల వేరే పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని తెలియజేశారు. కాంగ్రెస్‌లో గ్రూపులు సహజం.. పార్టీలో గ్రూపులు ఉండాలని, ఎన్నికల సమయానికి అందరూ పార్టీ కోసం పోరాడాలని సూచించారు. గ్రూపుల వల్ల నష్టం జరగకుండా చూసుకునే బాధ్యత తమది అని హామీ ఇచ్చారు. కెసిఆర్ కుటుంబం అబద్ధాల పుట్టని, బిఆర్ఎస్ చేతగానితనం వల్ల బనకచర్ల ప్రాజెక్టుకు ఎపి ప్రభుత్వం సిద్ధమైందని మండిపడ్డారు. తమ ఫిర్యాదు వల్లే బనకచర్ల ప్రాజెక్టు పనులు ఆగాయని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ఢిల్లీకి 50 పర్యటనలు... జీరో ప్రయోజనం: కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ గురువు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృష్ణా నది నీటి హక్కులు దారాదత్తం చేశారని కెటిఆర్ మండిపడ్డారు. తెలంగాణ సొమ్మును ఢిల్లీ పెద్దలకు పంచి పెడుతున్నారని దుయ్యబట్టారు. ఢిల్లీ నుంచి తిరిగి తెలంగాణకు ఒక్క రూపాయి కూడా తీసుకరావడం లేదని రేవంత్‌పై కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ వైఖరిని తెలంగాణ ప్రజలు గమ నిస్తున్నారన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అఖిల భారత్ కాంగ్రెస్ కమిటీ చెందిన న్యాయ వనరులు, ఆర్‌జిఐ విభాగం నిర్వహించే వార్షిక సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొనేందుకు శుక్రవారం సాయంత్రం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి వెళ్లిన విషయం విధితమే.

## మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్

- కెటిఆర్ పరువునష్టం కేసులో క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశం

/హైదరాబాద్, ఆగస్టు 02: మంత్రి కొండా సురేఖా నాంపల్లి కోర్టు బిగ్ షాకిచ్చింది. మంత్రిపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్.. తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మంత్రి కొండా సురేఖపై పరువునష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో కెటిఆర్ తరుపు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన నాంపల్లి కోర్టు.. మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఈ నెల 21లోపు క్రిమినల్ కేసు నమోదు చేసి.. మంత్రికి నోటీసులు ఇవ్వాలని పేర్కొంది. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో కెటిఆర్ ఫోన్ ట్యాపింగ్ చేశారని.. అక్కినేని నాగచైతన్య-సమంత విడిపోవడానికి కెటిఆరే కారణం అంటూ సురేఖ సంచలన ఆరోపణలు చేశారు.

## శ్రీశైలానికి కొనసాగుతున్న వరద.. సాగర్ వైపు కృష్ణమ్మ ఉరకలు..!

(మొదటి పేజీ తరువాయి)



క్యూసెక్కులు శ్రీశైలానికి వస్తున్నది. అలాగే, సుంకేశుల నుంచి 23,043 క్యూసెక్కులు వచ్చి చేరుతున్నది. దాంతో శ్రీశైలం రిజర్వాయర్ నుంచి 2,69,321 క్యూసెక్కుల వరద నుంచి సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఏడు గేట్లను పది అడుగుల మేర ఎత్తి దిగువకు వదులుతున్నారు. విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 66,102 క్యూసెక్కులు దిగువకు వెళ్తోంది. కుడి గట్టు పవర్ హౌస్ ద్వారా 30,787 క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 882.20 అడుగుల మేర నీరుంది. జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీసీఎంసీలు కాగా.. ప్రస్తుతం 200.1971 టీఎంసీల మేర నీరుంది.

## దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి

(మొదటి పేజీ తరువాయి)

భారత్ నుంచి ఉగ్రవాదులను పారద్రోలేందుకు ఇందిరాగాంధీ కృషి చేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమరులయ్యారు. యూపీఏ-1 సమయంలో సోనియాగాంధీ ప్రధాని కావాలని అందరూ కోరారు. కానీ, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారు. 2004లోనే రాహుల్‌గాంధీ కేంద్ర మంత్రి అయ్యేవారు. ఆయన కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు. కానీ ప్రధాని, కేంద్ర మంత్రి పదవులు పార్టీ సీనియర్ నేతలకు ఇచ్చారు. కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు. సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతు న్నారు. మరోవైపు నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా కుర్చీ వదలట్లేదు. 2001లో సీఎం అయినప్పటి నుంచి ఆయన కుర్చీలోనే ఉన్నారు. భాజపా సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించింది. కానీ అందుకు ఆయన రాజీ పడలేదు. 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని మోహన్ భగవత్ చెప్పారు. కానీ 75 ఏళ్లు దాటినా.. మోదీ అందుకు సిద్ధంగా లేదు. ఇదే నిబంధనతో అద్వాణీ, మనోహర్ జోషిని తప్పించారు. మోదీని సీఎం పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజ్‌పేయీ, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారు. ఆయన్ను తప్పించడం వారి వల్ల కాలేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ పోరాటం విజయవంతం కాబోతుందని అన్నారు. దేశంలో సామాజిక న్యాయం, దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించడంలేదని, దేశానికి మార్గదర్శనం కోసం మనుసింఘ్వీ నేతృత్వంలో సదస్సు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన చెబుతున్నా.. రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో దేశానికి ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చిన రాహుల్ గాంధీ వదులుకున్నారని.. కానీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. మోడీని ప్రధాని గద్దె మీద నుంచి కిందకు దించడం ఒక్క రాహుల్ గాంధీకే సాధ్యమన్నారు. మోడీని తరిమికొట్టి భారత రాజ్యాంగాన్ని రక్షిస్తామని పేర్కొన్నారు. మోడీని ఓడిస్తాం.. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామన్నారు. మాది ఎప్పటికీ ప్రజల పక్షమేనన్నారు. పాకిస్థాన్ ను ఇందిరా గాంధీ రెండు ముక్కలు చేశారు. తీవ్రవాదంపై పోరాటం చేసి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ అని కొనియాడారు.

## లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు- గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిం దని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లా డితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు. ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచు కుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు. ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొ న్నారు. తాము బయటపెట్టే నిజంతో ఈసీ (ఊఈ) పునాదులు కదిలిపోతాయన్నారు. ఓట్ల కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని అన్నారు. కాగా ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని.. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తెలిపింది.

## బనకచర్లపై లోకేశ్‌వి అవగాహన లేని మాటలు

- మిగులు జలాల గురించి అప్పుడే ఎలా తేలుస్తారు
- కెటిఆర్‌తో రహస్య భేటీ తరవాతనే తెరపైకి బనకచర్ల
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు



కొల్లాపూర్,ఆగస్ట్2: బనకచర్లపై లోకేశ్ తదితర మంత్రుల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమండిపడ్డారు. అసలు జలాలకే మోక్షం లేదంటే ఇక మిగులు జలాలు ఎక్కడివని అన్నారు. తెలంగాణ వినియోగించుకోగా వచ్చిన నీళ్లు వాడుకుంటామని అంటున్నారని, అది ఇప్పట్లో సాధ్యం కాదన్నారు. పోలవరం లాంటి ప్రాజెక్టును పూర్తి చేయలేక పోతున్నారని అంటూ..ముందు దాని సంగతి చూడాలన్నారు. ఎపి మంత్రులు బనకచర్ల విషయంలో చేస్తున్న ప్రకటనలు వాస్తవ విరుద్ధమన్నారు, ఇకపోతే కెటిఆర్ లోకేశ్ కలిసిన తరవాతనే లోకేశ్ బనకచర్ల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఈ ఇద్దరి మధ్య చీకట్లో ఏ ఒప్పందం కుదరిందో చెప్పాన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడు తోందని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదన్నారు. కనీసం గతంలో కాంగ్రెస్ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులను కూడా ఆ పార్టీ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ- సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు- చేసిన సభలో మాట్లాడిన ఆయన.. గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కృష్ణా నదిపై గత ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు కూడా ఎందుకు కట్టలేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. తెలంగాణ నిర్మించే ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తయిన తర్వాత బనకచర్ల కట్టుకోవచ్చు న్నారు. ప్రజలను తప్పు దోవ పట్టించే వ్యాఖ్యలు ఏపీ మంత్రులు మాట్లాడ కూ డదన్నారు. తెలంగాణకు ద్రోహం చేసింది.. భారత రాష్ట్ర సమితని అన్నారు. సీఎం, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీ వెళ్లారు కాబట్టే బనకచర్ల ప్రాజెక్టు ఆగిందన్నారు. ఏపీ మంత్రి లోకేశ్ తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయకూడదన్నారు. మిగులు జలా లు ఉంటేకదా బనకచర్ల గురించి మాట్లాడాల న్నారు. 2 లక్షల ఎకరాలు మునిగిపోకుండా పోలవరం కట్టుకో వచ్చు. ముంపు గ్రామాల ప్రజల తరపున పోరా డేం దుకు మేం సిద్ధంగా ఉన్నామని డిప్యూటి సిఎం అన్నారు.

## బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పిందని.. కానీ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేసీఆర్ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి కుదించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేక విధాలుగా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను పీఎం, సీఎంలను చేసిందా?అని ప్రశ్నించారు. బీసీలకు జనాభా సేకరణ తర్వాతే సామాజిక న్యాయం జరుగుతుంది. ఢిల్లీలో అనేక రకాలుగా సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. బీసీల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నా నిర్వహించింది. బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బీజేపీ నేతలు ఎండగట్టారు. బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు , బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గతంలో అమలైన 35 శాతం కంటే కూడా రెండు శాతం రిజర్వేషన్లు తగ్గించేలా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. 20శాతం ఇళ్లలోకి వెళ్లి ఎందుకు సర్వే చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలో జనాభా పెరిగిందని బీసీల జనాభా తగ్గిందని లెక్కలు చెబుతున్నారని తెలిపారు. 42 శాతం పూర్తిగా బీసీలకు రిజర్వేషన్లు దక్కాల్సిందేనని డిమాండ్ చేశారు. బీసీల మెడలు కోసేలా ముస్లింలకు రిజర్వేషన్‌లు ఇవ్వడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం చేసిన పార్టీ బీజేపీ మాత్రమేనని ఉద్ఘాటించారు. గత 70 ఏళ్లలో కుల గణన ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కులగణన చేయని కాంగ్రెస్ తరపున రాహుల్ గాంధీ పార్లమెంట్ ముందు ముక్కు నేలకు రాయాలని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విషయంలో మార్పు వచ్చిందో సమాధానం చెప్పాలని కిషన్‌రెడ్డి నిలదీశారు. ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు కింద ముస్లిం, క్రిస్టియన్‌లకు రిజర్వేషన్‌లు కల్పిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ విషయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ ఏ విషయం లో ఆదర్శమో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలను మభ్యపెట్టేలా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాయలో మనం పడకూడదని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం అన్ని బీసీ సంఘాలు పోరాటం చేయాలని కోరారు. బీసీలకు బీజేపీ అండగా ఉంటు-ందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.బీసీ జనాభా సేకరణను కాంగ్రెస్ గతంలో ఎందుకు చేయలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ఇంకా ప్రయత్నిస్తూనే ఉందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కానీ బీసీ నేతను ముఖ్యమంత్రి చేశారా అని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీల పేరుతో రాజకీయం చేయాలని చూస్తోందని.. బీసీలకు ఎక్కడ ప్రాధాన్యమిచ్చిందని నిలదీశారు. తొమ్మిది మంది కార్పొరేషన్ ఛైర్మన్లను నియమిస్తే ఒక్క బీసీ నేతకు మాత్రమే అవకాశమిచ్చారని విమర్శించారు. క్యాబినెట్‌లో కేవలం ముగ్గురు బీసీ మంత్రులు మాత్రమే ఉన్నారన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. 42 శాతం రిజర్వేషన్లు కేవలం బీసీలకు మాత్రమే ఇవ్వాలని, ఇతర మతాల వారిని కలపొద్దని డిమాండ్ చేశారు. బీసీల హక్కులను ఎంఐఎం పార్టీ హరిస్తోందని, కాంగ్రెస్ కాలరాస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీసీలు పోరాడాల్సిన అవసరముందన్నారు.

# సంపూర్ణత అభియాన్ రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రదానోత్సవం


**కన్నాయిగూడెం బ్లాక్‌లో కీలక సూచికల సంతృప్తత కోసం అద్భుతమైన కృషికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు పురస్కారం.**




**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (పీపుల్స్ న్యూస్):**సంపూర్ణత అభియాన్ కార్యక్రమం అమలులో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన జిల్లా కలెక్టర్లను సత్కరించేందుకు ఈరోజు హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అత్యుత్తమ పనితీరు కనబరిచిన జిల్లాల కలెక్టర్లకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా కన్నాయిగూడెం బ్లాక్‌లో కీలక పనితీరు సూచికల సంతృప్తతను సాధించడంలో విశేష కృషి చేసినందుకు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐ.ఏ.ఎస్. కు అవార్డు లభించింది.

# పాఠశాల నుంచి పారిపోయిన బాలికను తల్లి దండ్రులకు అప్పగింత.



**సైబరాబాద్, క్రైమ్ బ్యూరో, ఆగస్టు 02, (పీపుల్స్ న్యూస్ ) :** చదువుల ఒత్తిడిని తట్టుకోలేక పాఠశాల నుంచి పారిపోయిన ఓ 12 ఏళ్ల బాలికను బాలానగర్ సీఐ నర్సింహా రాజు రక్షించి, ఆమె తల్లికి అప్పగించారు. ఈ సంఘటన శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్ చెరుకుపల్లి కాలనీకి చెందిన శివారెడ్డి, నాగలక్ష్మి దంపతుల కుమార్తె చంద్రిక (12), లిటిల్ స్కాలర్ హైస్కూల్లో 6వ తరగతి చదువుతోంది. శనివారం ఉదయం తల్లిదండ్రులు పనికి వెళ్లగా, చంద్రిక స్కూల్‌కు బయలుదేరింది. అయితే, సరిగా మార్కులు రావడం లేదని ఉపాధ్యాయులు మందలించడంతో మనస్తాపం చెందిన బాలిక, స్కూల్‌కు వెళ్లకుండా ఒంటరిగా రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తోంది. ఈ క్రమంలో అటుగా వెళ్తున్న సీఐ నర్సింహా రాజు ఫుట్‌పాత్‌పై రోదిస్తూ వెళ్తున్న బాలికను గమనించి ఆపారు. ఆమెతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బాలిక తల్లి నాగలక్ష్మిని పిలిపించి, బాలికకు కౌన్సెలింగ్ ఇచ్చి తల్లికి అప్పగించారు. సీఐ నర్సింహా రాజు సమయస్ఫూర్తితో వ్యవహరించడంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# 13న జరగబోయే చేయూత పెన్షన్ దారుల మహా గర్జన విజయవంతం చేయాలి

**మేడ్చల్ జిల్లా ఇన్చార్జి సూరిపాక వాసుదేవరావు మాదిగ**



**మేడ్చల్, ఆగస్టు 02, (పీపుల్స్ న్యూస్ ) :** ఆగస్టు 13న జరగబోయే చేయూత పెన్షన్ దారుల మహా గర్జన విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా ఇన్చార్జి సూరి పాక వాసుదేవరావు మాదిగ పిలుపునిచ్చారు. శనివారం లూయిస్ బ్రెయిలీ భవన్ లో డిజేబుల్ అసోసియేషన్ వారితో ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్నటువంటి వృద్ధులు వితంతులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు హెచ్ఐవి బాధితులు బోదకాలు ఇబ్బంది పడుతున్న పెన్షన్ దారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టినట్టు 4000 వేలు అలాగే 6000 వేలు పెన్షన్ ప్రభుత్వం ఏర్పాటైన కాడి నుంచి ఆగస్టు మొదటి వారంలోనే చెల్లించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ పార్టీ ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ, జి అంజయ్య, జి యాదయ్య, యు అంజయ్య, వి.వి రామయ్య, బిజెపి నాయకులు మహేష్, జి పెంటయ్య, సంగీ, మహేష్ మాదిగ, కల్మారి కురుమయ్య, మట్ట నరసింహులు, జి కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్స్ వారి కేసులను వారి చేతిరాత ని రాయాలి





**సైబరాబాద్, క్రైమ్ బ్యూరో, ఆగస్టు 02, (పీపుల్స్ న్యూస్ ) :** జీడిమెట్ల పోలీస్ సిబ్బందికి స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా శనివారం బాలనగర్ డిసిపి ఆఫీసులోని కాంట్రాక్టర్ లో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ప్రముఖ చేతి వరాత్రుల నిపుణుడు డాక్టర్ వై మల్లికార్జున రావు ద్వారా చేతిరాతలను ఎలా ఇంప్రూవ్ చేసుకోవాలి వేగంగా తప్పులు లేకుండా అందమైన చేతిరాత ఎలా రాయాలి దాని ద్వారా ఇన్వెస్ట్రేషన్ కి డ్రాఫ్టింగ్ స్కిల్స్ ఎలా ఇంప్రూవ్ చేసుకోవాలి అనే సెషన్ తో పాటు వ్యక్తిత్వ వికాసం గూర్చి కూడా జీడిమెట్ల సిబ్బంది ఇన్స్పెక్టర్ నుండి హోంగార్డ్ స్థాయి అధికారులకు ఈ యొక్క స్పెషల్ లో పాల్గొనడం జరిగింది. దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ సెషన్ ద్వారా సిబ్బంది తాము రాస్తున్నప్పుడు చేసే తప్పులు ఏంటి ఇంగ్లీష్ ,తెలుగులో సాధారణంగా దొరలే తప్పులుంటిని వాటిని అనే విషయాన్ని కూలంకషంగా ఆయన వివరించారు. సైబరాబాద్ సీపీ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ స్థాయిలో హెడ్ కానిస్టేబుల్ కూడా ఇన్వెస్ట్రేషన్ ఆఫీసర్గా వారికి కూడా కేసులను కేటాయించడం జరుగుతుందన్నారు. . హెడ్ కానిస్టేబుల్స్ వారి కేసులను వారి చేతిరాత ని రాయాలన్నారు. ప్రతి కానిస్టేబుల్ విచారణ అధికారిగా ఉంటారన్నారు. వారు కూడా వారి కంప్లైంట్ వారికి వచ్చిన పిటీషన్స్ ఎలా రాయాలి పిటిషన్ ఎంక్వయిరీ రిపోర్ట్ ఎలా రాయాలని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. బాలనగర్ డిసిపి ఇచ్చిన తోడ్పాటుతో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి అంగీకరించి ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసినందుకు డాక్టర్ వై మల్లికార్జున్ ని పోలీస్ సిబ్బంది అందరూ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# కలెక్టర్ ని ఆశ్రయించిన ఇందిరమ్మ ఇల్లు బాధితురాలు

**పొడెం స్నేహ.**

**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 02(పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా వెంకటాపురం మండలం భోదాపురం గ్రామానికి చెందిన పొడెం స్నేహ ఇందిరమ్మ ఇల్లు లిస్టు వన్ లో ఎంపికైన తనకు ఇల్లు ఇవ్వలేదని శనివారం రోజున కలెక్టర్ ని ఆశ్రయించింది. వెంకటాపురం మండలం బోదాపురం గ్రామానికి చెందిన పొడెం స్నేహ భర్త పేరు శివ వర్మ. వీరికి ఇద్దరు ఆడపిల్లలు సంతానం. వీరు ఒక మాములు రేకులు చుట్టూ బరకాలు కట్టుకొని ఒక చిన్న ఇంట్లో నివసిస్తున్నారు. పొడెం స్నేహ గతంలో గ్రామ పంచాయితీ యందు ఇందిరమ్మ ఇల్లు కొరకు గ్రామ సభలో ధరఖాస్తు చేసుకున్నారు. అన్ని విధాలుగా అర్హురాలైన పొడెం స్నేహ ఇందిరమ్మ ఇల్లు లిస్ట్ వన్ లో పేరు వచ్చింది. కానీ అధికారులు తనకు వచ్చిన ఇల్లును తారుమారు చేసీ ఫైనల్ లిస్ట్ గా ఎంపిక చేసిన ముందు విడతలో కొన్ని పేర్లు ఎంపిక చేయగా పొడెం స్నేహ పేరు రాలేదు. అయితే ప్రభుత్వం విడతల వారీగా ఇల్లు ఇస్తున్నారు కాబట్టి తర్వాత రెండో విడుతలో తనకు ఇల్లు వస్తుందేమో అని అనుకున్నారు. కానీ ఆమెకు తేదీ జూన్ 30 /2025 న ఆమె మొబైల్ నెంబర్ కి టి ఎస్ హౌస్ ఇందిరమ్మ పోర్టల్ నుండి మెసేజ్ వచ్చింది. ఆ మెసేజ్ ద్వారా తనకు లిస్ట్ వన్ మొదటి విడుతలోనే తనకు ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరి అయ్యిందని తెలుసుకొని తర్వాత రోజు గ్రామ పంచాయితీ కార్యాలయం కి వెళ్లి పంచాయతీ సెక్రటరీ ని ప్రశ్నించగా ఆమె మేము నిర్ధారించిన పేర్లు కాకుండా మొత్తం కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పార్టీ ఎం ఎల్ ఎ లు మాత్రమే పేర్లు నిర్ధారించి మాకు లిస్ట్ ఇస్తున్నారని ఆమె చెప్పడం జరిగింది. అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరించడంతో అసలు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎం జరుగుతుంది అని ఆమె పలుమార్లు విచారణ చేయగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అసలు నిజమైన అర్హులను కాకుండా వారి అనుకూలమైనా వారి పేర్లు ఎంపిక చేస్తున్నారని అంతేకాకుండా గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరి అయిన వారి పేర్లు కూడా ఎంపిక చేసారని కొన్ని లిస్ట్ రెండు లిస్ట్ మూడు లోని పేర్లు కూడా ఇందిరమ్మ ఇళ్ళకి అర్హులుగా ఎంపిక చేసారని అసలు లిస్ట్ వన్ లోని పేర్లు గల వారికీ ఇల్లు ఇవ్వకుండా అనర్హులు కు ఇల్లు లు మంజూరు చేయడంతో, కలెక్టర్ ఆఫీస్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.




# ఆదివాసీ నవనిర్మాణ సేన సౌజన్యం తో రైతులకు అవగాహనా సదస్సు ఏర్పాటు

**అన్నదాతలకు అవగాహనా కల్పించిన వ్యవసాయ శాస్త్ర వేత్తలు.**
**అన్నదాతలకు అండగా ఉంటున్న ములుగు జిల్లా వ్యవసాయ శాఖ.**
**ఎరువులు, పురుగు మందుల గురించి తెలిపిన క్రిస్టల్ కంపెనీ.**



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 ( పీపుల్స్ న్యూస్)** :నకిలీ విత్తనాలు, ఎరువులు పురుగు ముందులు వాడి గత కొంత కాలంగా ఏజెన్సీ రైతులు మోస పోతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని వాజేడు వెంకటాపురం మండలాలకు చెందిన రైతులతో ఆదివాసీ నవనిర్మాణ సేన సౌజన్యం తో శనివారం రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. రైతులకు వ్యవసాయం పై సమగ్ర అవగాహనా కల్పించిన ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారులు , ఆచార్య ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయానికి చెందిన శాస్త్ర వేత్తలతో ఒంటి మామిడి గ్రామం లో ఈ సదస్సు నిర్వహించారు. వ్యవసాయ శాస్త్ర వేత్త ఆగ్రానమిస్ట్ డాక్టర్ నాగభూషణం మాట్లాడుతూ వరిలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. వరి, మిర్చి, మొక్కజొన్న లో సరైన నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. పది నుండీ పదిహేను రోజుల వ్యవధి లోనే వరి నాటుకోవాలని అన్నారు. ముదురు నారు నాటితే అదనంగా ఇరవై ఐదు కిలోల ఎరువులు వేయాల్సిన ఉంటుందని తెలిపారు. లోతైన దుక్కులు వేసవిలో దున్నుకోవడం వల్ల తెగుళ్లకు కారణం అయిన పురుగుల గూళ్ళు అధిక వేడికి పురుగులు అంతరించి పోతాయని కీటక శాస్త్ర వేత్త డాక్టర్ వీరన్న రైతులకు వివరించారు. కిటకాలను పక్షులు తింటాయని అన్నారు. పంట చేనులో పక్షి స్తావరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎరువులు పురుగు మందుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని రైతులకు తెలిపారు. వ్యవసాయ సహాయ సంచాలకులు అవినాష్ వర్మ మాట్లాడుతూ ఏజెన్సీ రైతుల అభ్యున్నతి కోసం పాటు పడే ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు వాసం నాగరాజు ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. అందుకు వారికీ ఆయన ధన్యవాదములు తెలిపారు.

# పేదల సొంతింటి కళ కాంగ్రెస్ తో కాదు ...

**అర్హులైన వారికి కాకుండా అనర్హులైన కాంగ్రెస్ బడ బాబులకి ఇచ్చారు ..**
**ఎంపీడీవో , గ్రామపంచాయతీ కార్యదర్శిల నిర్లక్ష్య వైఖరికి నిరుపేదలు ఇందిరమ్మ ఇంటి పథకాన్ని కోల్పోయారు ..**
**బీఎస్పీ మండల అధ్యక్షులు గణేష్ చారి ...**

**నూగురు వెంకటాపురం ప్రతినిధి ఆగస్టు02 (పీపుల్స్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇళ్ళు పథకం లో అవకతవకలు జరిగాయి అని నిజమైన అర్హులకు కాకుండా అనర్హులకు ఇచ్చారని వెంకటాపురం బీఎస్పీ మండల ప్రెసిడెంట్ గణేష్ చారి ములుగు జిల్లా కలెక్టర్ కలిసి వినతి పత్రం అందజేశారు. వెంకటాపురం మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అర్హులైన పేదలకు కాకుండా కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు వారిని నమ్ముకున్న నాయకులకు గతంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కూడా ఇచ్చారని , మొదటి లిస్టు నుండి కాకుండా లిస్ట్ రెండు , మూడు నుండి కూడా కొంత కాంగ్రెస్ కార్యకర్తలకి ఇండ్లు మంజూరు చేశారు అని ఎంపీడీవో సెక్రెటరీల నిర్లక్ష్యం కారణంగానే నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందలేదని దరఖాస్తు లో పేర్కొన్నారు. ప్రత్యేక కమిటీ వేసి అనర్హులను ఇండ్లు రద్దుచేసి అర్హులకు ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు.



# తెలంగాణ రాష్ట్ర జాగృతి వ్యవస్థాపకురాల

**కల్వకుంట్ల కవితక్క పిలుపు మేరకు**
**ములుగు జిల్లా జాగృతి ఆధ్వర్యంలో**
**బీసీ ల 42% రిజర్వేషన్ అమలు కోసం 72 గంటల దీక్షను విజయవంతం**
**చేసేందుకు అందరు తరలివచ్చి మద్దతు తెలిపి విజయవంతం చేయాలి**



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (పీపుల్స్ న్యూస్)** :ములుగులో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ములుగు జిల్లా జాగృతి ఆధ్వర్యంలో 42% బీసీల రిజర్వేషన్ అమలు కోసం జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎంఎల్ సి కల్వకుంట్ల కవితక్క ఆధ్వర్యంలో 4,5,6 జరిగే నిరాహార దీక్షకు తెలంగాణ జాగృతి పూర్తి మద్దతుగా పోస్టర్ ఆవిష్కరణ చేయబడినది ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి భూపాలపల్లి జిల్లా జాగృతి అధ్యక్షులు మాడ హరీష్ రెడ్డి ములుగు జిల్లా నాయకులు అంతటి రాము,పుర్రి స్వరూప,గునిగంటి హరీష్, సందీప్, శ్రీకాంత్, విష్ణు,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి లో నైపుణ్యం సాధించిప్పుడే ప్రజలకు న్యాయం అందించగలుగుతారు



**డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్**

**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో, ఆగస్టు 02, (పీపుల్స్ న్యూస్ ) :** పోలీసు అధికారులు వృత్తిలో ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించినప్పుడే ప్రజలకు సరైన న్యాయం అందించగలుగుతారని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ అభిప్రాయపడ్డారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పిటిసి మామూనూర్ వేదికగా గత మూడు రోజులగా జరుగుతున్న రెండవ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ శనివారం రాత్రి ఘనంగా ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ముఖ్య అతిధిగా పాల్గొనగా, జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా విశిష్ట అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిటిసి కి చేరుకున్న అతిధులకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య అతిధిల చేతుల మీదుగా వివిధ విభాగాలలో ఛాంపియన్ షిప్ సాధించిన పోలీస్ విభాగాలకు ట్రోఫీలను ప్రధానం చేశారు. ఈ పోటీల్లో అత్యధిక మెడల్స్ సాధించిన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ డిజిపి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ఈ పోటీలలో విజయం సాధించిన పోలీస్ సిబ్బందికి అధికారులకు ముందుగా అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తి తో రాబోవు జాతీయ పోలీస్ డ్యూటీ మీటిలో మరిన్ని పతకాల సాధించాలని, ఈ డ్యూటీ మీట్ ద్వారా పోలీసులు తమ వృత్తిలో మరిన్ని మేలుకువలు, నైపుణ్యం పొందగలుగుతారని తద్వారా మరింత మెరుగైన పోలీసింగ్ ను అందించగలుగుతారన్నారు .అలాగే దర్యాప్తు నిర్వహించడంలో ఈ డ్యూటీ మీట్లు పోలీస్ అధికారులకు మరింత దోహద పడుతాయని తెలిపారు. జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ.... రెండవసారి వరంగల్లో రాష్ట్రస్థాయి డ్యూటీ ముగింపు కార్యక్రమానికి రావడం సంతోషంగా వుందని. తాను ఎస్పీగా ఉన్న సమయంలో నిర్వహించిన డ్యూటీ మీట్ గుర్తుకు వస్తున్నాయని. త్వరలోనే జైళ్ళ విభాగంలో కూడా రాష్ట్రస్థాయిలో నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, బాణాసంచా షో అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో మల్టీ జోన్ ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, సిఐడి డీఐజీ నారాయణ నాయక్,వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్లు, డా. సత్య శారద, స్నేహ శిబరీష్, భూపాల్ పల్లి మహబూబాబాద్ జిల్లా ఎస్పీలు కిరణ్ కర్గే, సుధీర్ కేకన్, పిటిసి ప్రిన్సిపాల్ పూజ,ఎన్. పిడిసిఎల్ సి. యండి వరుణ్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ చాహత్ బజాజ్ తో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అబద్ధాలు చెప్పడంలో కాంగ్రెస్ నేతలను మించిన వారు లేరు : ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుపై టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను సంగారెడ్డి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. గత బీఆర్ఎస్ పాలనలో సంగారెడ్డిలో హరీష్ రావు చేసిన అభివృద్ధికి ప్రజలు రుణపడి ఉన్నారు. దానికి నిదర్శనమే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా ప్రజలు ఇచ్చిన తీర్పు అని ఆయన పేర్కొన్నారు. హరీష్ రావు వ్యక్తిత్వం గురించి నైతిక విలువలు లేని మనుషులు మాట్లాడం సిగ్గు చేటు. హరీష్ రావు విలువలతో కూడిన రాజకీయాలు చేస్తారు తప్ప మీ లాగా చిల్లర రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని చూడరు. మోసపూరిత హామీలతో అబద్ధాల మాటలతో గద్దెనెక్కింది కాంగ్రెస్ ప్రభుత్వం.. అబద్ధాలు చెప్పడంలో కాంగ్రెస్ నేతలను మించిన వారు లేరు అని చింతా ప్రభాకర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందో సమాధానం చెప్పాలి. ఇకనైనా ఇలాంటి ఆరోపణలు మానుకుని స్థాయికి తగ్గట్లు వ్యవహరిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలుపై దృష్టిపెట్టాలని మహేశ్ కుమార్ గౌడ్‌కు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచించారు. రేవంత్ రెడ్డికి బేసిన్‌ల మీద నాలెడ్జి లేదు.. మహేష్ కుమార్ గౌడ్‌కు ఇరిగే షన్ మీద బేసిక్ నాలెడ్జ్ లేదు. బనకచర్ల ప్రాజెక్టు మీద బిఆర్ఎస్ మాట్లాడుతుంటే మహేష్ కుమార్ గౌడ్ అవగాహన లేకుండా బనకచర్ల ప్రాజెక్టు కట్టడం అయ్యింది ఆంధ్రా ప్రాంతంలో అంటున్నాడు. ఇలాంటి నేతలేనా తెలంగాణ హక్కులను కాపాడేది అని చింతా ప్రభాకర్ మండిపడ్డారు.

# ఐటీమంత్రి శ్రీధర్‌బాబు ఆసక్తికర కామెంట్స్

**ప్రజాప్రభుత్వం వచ్చాకే సంక్షేమ పథకాలు**
**– ఐటీశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



**హైదరాబాద్:** ప్రజా ప్రభుత్వం వచ్చాకే సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని ఐటీశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుఅన్నారు. కర్మన్‌ఘాట్‌లోని కొత్తకాపు యాదవరెడ్డి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, కార్పొరేషన్ చైర్మన్లు మల్‌రెడ్డి రాంరెడ్డి, చల్లా నర్సింహారెడ్డి, జీహెచ్‌ఎంసీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు వెంకటేశ్వర్‌రెడ్డి, సుజాతానాయక్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి, పీసీసీ మాజీ కార్యదర్శి జక్కిడి ప్రభాకర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ పరిధిలోని లబ్ధిదారులకు మంజూరు అయిన కొత్త రేషన్ కార్డులను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం ప్రజల గౌరవాన్ని పెంచే ఆలోచన చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రజల బతుకుల్లో ఏదో మార్పు వస్తుందన్న ఆశతో ఎదురు చూశారన్నారు. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం ఒక్క రేషన్ కార్డు ఇచ్చే ఆలోచన కూడా చేయలేదని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వం 8 లక్షల కోట్ల వరకు అప్పులు చేసి కూర్చుంటే వాటిపై ప్రతి నెల 7వేల కోట్ల వడ్డీ కట్టాల్సి వస్తోందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా వేలాది మందికి రేషన్‌కార్డు ద్వారా సన్నబియ్యం అందించే కార్యక్రమం చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఏమి కావాలి వారిలో ఏ మార్పు తీసుకురావాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు.

# రేవంత్‌రెడ్డి ఓ డమ్మీ సీఎం

- ఢిల్లీ వెళ్లుడు.. కాంగ్రెస్ పెద్దల కాళ్లు మొక్కుడే ఆయన పని
- తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నారు
- పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి
- బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు




**హనుమకొండ(వరంగల్):** ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేక.. ప్రజలకు ముఖం చూపించలేక సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లుడు.. కాంగ్రెస్ పెద్దల కాళ్లు మొక్కుడు చేస్తున్నాడని ఎమ్మెల్సీ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు విమర్శించారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఎమ్మెల్సీ రవీందర్‌రావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ.. 2023 నవంబరులో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల అంశంపై సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పునిచ్చిందన్నారు. ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటీషన్లు పెండింగ్‌లో ఉంచడం సరికాదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని అత్యున్నత ధర్మాసనం తెలిపిందని అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను ప్రజలు ఛీకొడుతున్నారని తెలిపారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలో చేరిన ఎమ్మెల్యేల సభ్యత్వం వెంటనే రద్దు అయ్యేలా చట్టాన్ని మార్చాలని కోరారు. ప్రజలు నమ్మి కాంగ్రెసను గెలిపిస్తే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని రవీందర్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ చేతుల్లోనే కాంగ్రెస్ పార్టీ రిమోట్ కంట్రోల్‌గా మారిందని అన్నారు. తెలంగాణలో మీనాక్షి నటరాజన్ రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారని, సెక్రటేరియేట్‌లో ప్రభుత్వ అధికార యంత్రాంగంతో సమీక్షలు జరపడానికి ఆమె ఎవరు అని ప్రశ్నించారు. సంగారెడ్డి ఫ్యాక్టరీ అగ్నిప్రమాదం ఘటనలో మంత్రులతో సమీక్ష చేయడంపై మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి డమ్మీ సీఎం అని లీడర్‌కు, క్యాడర్‌కు ఎప్పుడో తెలిసిపోయిందని అన్నారు. రేవంత్‌ను పక్కకు బెట్టి మీనాక్షి నటరాజన్ తెలంగాణలో పాదయాత్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అమలు చేయలేక చేతులెత్తేసిన కాంగ్రెసపార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనార్ధన్‌గౌడ్, పులి రజినీకాంత్, బుద్దె వెంకన్న, కోడెపాక దేవమ్మ, పోలెపల్లి రాంమూర్తి, వీరేందర్, నయీమొద్దీన్, మహేందర్, మూటిక రాజు, రమేష్, శ్రీకాంతాచారి, సతీష్, గౌస్‌ఖాన్, రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సొమ్ము తిన్నవాళ్లను తిరిగి కక్కిస్తాం
# మహేష్ గౌడ్ స్ట్రాంగ్ వార్నింగ్



**సంగారెడ్డి:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ దోషి అని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెప్పిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృథా చేసి తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చి చెప్పిందని అన్నారు. ఇంజనీర్లు చెప్పింది కేసీఆర్ వినకుండా తన సొంత లాభం మాత్రమే చూసుకున్నారని విమర్శించారు. (శనివారం) ఆందోలు మండలం సంగుపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారుతనకి ఇష్టం ఉన్న చోట కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. రెండే పిల్లర్లు కుంగాయని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని...ఇది సామాన్య విషయమా..? అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కారు రేస్‌లో మాజీ మంత్రి కేటీఆర్ అవినీతికి పాల్పడలేదా..? అని నిలదీశారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వాళ్లు కక్కక తప్పదని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

# భద్రాద్రి దేవస్థానంలో ఈ-ఆఫీసు విధానం

**అమలుకు కసరత్తు.. ఫైనాన్సియల్ మాడ్యూల్‌ను**
**– ప్రారంభించిన దేవస్థానం ఈవో రమాదేవి**



**భద్రాచలం:** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ-ఆఫీసు విధానం అమలుకు కసరత్తు ప్రారంభమైంది. రాష్ట్ర వ్యాప్తంగా దేవాదాయ శాఖ పరిధిలోని ప్రధాన ఆలయాల్లో ఈ-ఆఫీసు విధానం అమలు చేయాలని దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు ఆదేశించారు. ఈ క్రమంలో ఇప్పటికే హైదరాబాద్‌లోని దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో ఈ ఆఫీసు విధానంను సైతం అమలు చేస్తున్నారు. ఈ తరుణంలో భద్రాచలం దేవస్థానం ఈ-ఆఫీసు విధానాన్ని అమలు చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. ఇందుకు సంబంధించిన ప్రక్రియ నెల రోజుల్లో పూర్తి చేసేందుకు అధికార వర్గాలు చర్యలు చేపడుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలోని ఏ దేవస్థానంలో లేని విధంగా భద్రాద్రి దేవస్థానంలో డిజిటలైజేషన్, బార్‌కోడింగ్, ఉచిత అన్నదానంకు కంప్యూటర్ టోకెన్లు, కియాస్క్‌తో పాటు ఇతరత్రా సాంకేతిక పద్ధతులను అవలంబిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఖాతాలన్నిటిని ఆన్‌లైన్ ద్వారా ఫైనాన్సియల్ మాడ్యుల్ క్రియేట్ చేసి నిర్వహిం చనున్నారు. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి శుక్రవారం ప్రారంభించారు. భవిష్యత్‌లో ఆర్థికపరకమైన వ్యవహా రాల్లో ఎలాంటి అవకతవకలు, పొరపాట్లు, లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి తెలిపారు. ఇదిలా ఉండగా ఈ ఆఫీసు విధానం సైతం పూర్తిస్థాయిలో అమలుకు నోచుకుంటే భద్రాద్రి దేవస్థానంలో పూర్తి పారదర్శకతకు అవకాశం ఉంటుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. అలాగే దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టే వివిధ రకాల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు, అంచనాలు, కార్యాల య కార్యకలాపాలు నిర్వహించనున్నారు. కాగా భద్రాచలం దేవస్థానంలోని సెంట్రల్ స్టోర్‌లో సైతం ఈ స్టోర్‌ను త్వరలో అమలు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది

# మంత్రి కొండా సురేఖకు బిగ్ షాక్
# న్యాయస్థానం కీలక ఆదేశాలు



**హైదరాబాద్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే. తారక రామారావుపై వేసిన పరువునష్టం దావా కేసులో మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నాంపల్లి కోర్టు ఆదేశించింది. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్‌తో పాటు నటి సమంత విడాకుల వ్యవహారంలో కేటీఆర్‌పై నిరాధార ఆరోపణ లు చేసిన మంత్రి కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని నాంపల్లి కోర్టు పోలీసులను ఆదేశించింది. ప్రాథమిక సాక్ష్యాలను పరిశీలించిన నేపథ్యంలో నిందితురాలు కొండా సురేఖపై ఈ నెల (ఆగస్టు) 21వ తేదీ లోపు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితురాలికి నోటీసు జారీ చేయాలని నాంపల్లి కోర్టు స్పష్టం చేసింది. కేటీఆర్‌పైన కొండా సురేఖ నిరాధారమైన ఆరోపణలు చేశారని కేటీఆర్ న్యాయవాది వాదనలతో న్యాయస్థానం ఏకీభవించింది. ఫిర్యాదుతోపాటు సాక్ష్యుల వాంగ్మూలాలు, డాక్యుమెంట్ల పరిశీలించిన తర్వాత, నిందితురాలు కొండా సురేఖపై ప్రాథమిక కేసు ఉన్నట్లు నాంపల్లి కోర్టు గుర్తించింది.

# ప్రియమైన బ్యూరోక్రాట్ సహోద్యోగులారా
# అధికార ప్రతినిధులుగా వ్యవహరించకండి




**హైదరాబాద్ :** రాష్ట్ర సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్ చౌహాన్.. ఓ అధికారిలా కాకుండా అధికార పార్టీ ప్రతినిధిలాగా మారిపోవడాన్ని మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తప్పుబట్టారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మెప్పు కోసం ఆయన ముందు అబద్ధాలు చెప్పిన ఐపీఎస్ డీఎస్ చౌహాన్ వ్యాఖ్యలను ఖండిస్తూ.. ఆయనకు ఆర్ఎస్పీ ఒక సూచన చేశారు. ప్రియమైన బ్యూరోక్రాట్ సహోద్యోగులారా, దయచేసి అధికార పార్టీకి 'అధికారిక ప్రతినిధులు'గా వ్యవహరించకుండా ఉండండి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కోరారు. ఆలిండియా సర్వీస్ ఉద్యోగులు తటస్థంగా ఉండటమే కాకుండా, తటస్థంగా ఉన్నట్లు కూడా కనిపించాలి అని ఆర్ఎస్పీ సూచించారు. దయచేసి రికార్డులను వెరిఫై చేసి.. వాటికి అనుగుణంగా మీ సంబంధిత మంత్రులకు మార్గనిర్దేశం చేయండి అని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2014 నుండి 2023 వరకు అర్హులైన పేద ప్రజలకు 6.47 లక్షల రేషన్ కార్డులను జారీ చేసింది అని ఆర్ఎస్పీ గుర్తు చేశారు. ఈ విషయాన్ని మరిచి, గత ప్రభుత్వం అసలు రేషన్ కార్డులే మంజూరు చేయలేదని డీఎస్ చౌహాన్ వ్యాఖ్యానించడం సరికాదని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. నిన్న బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో ఖైరతాబాద్ నియోజకవర్గానికి సంబంధించి ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్ చౌహాన్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదు అంటూ రాజకీయ నాయకుడి లాగా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అసలు వాస్తవం.. ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం 2016 నుండి 2023 వరకు ఇచ్చిన రేషన్ కార్డుల సంఖ్య 6,47,479. ఐపీఎస్ అధికారి హోదాలో ఉండి ప్రభుత్వం దగ్గర ఉన్న సమాచారం దాచి అబద్ధాలు చెప్పడం సబబేనా అని ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తున్నారు.

# కార్పొరేటర్ నివాసంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం




**అడ్డగుట్ట, ఆగస్టు 02, (పీపుల్స్ న్యూస్ ) :** శ్రావణ మాసం మొదటి శుక్రవారాన్ని పురస్కరించుకొని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాన్ని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్ వరలక్ష్మీ వ్రతాన్ని వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు పసుపు బొట్టును, సారేనిఅందజేశారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ కోడలు శిల్ప రామేశ్వర్ గౌడ్ దంపతులు, కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, బిఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళ నాయకురాళ్ళు, వివిధ పార్టీల మహిళలు,స్థానిక బస్తివాసులు పెద్ద సంఖ్యలో పూజలో పాల్గొని కార్పొరేటర్ చేతుల మీదుగా పసుపు బొట్టును స్వీకరించారు. అనంతరం వారికి విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు.

# కాళేశ్వరం, బనకచర్ల వివాదం నేతల మధ్య నీటి ఫైట్



**కాళేశ్వరం :** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత కీలకమైన కాళేశ్వరం ప్రాజెక్టు . కాళేశ్వరం ఒక నీటిపారుదల పథకం మాత్రమే కాదు, ఇది తెలంగాణ రైతులపై వివక్షకు, నిరాదరణకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి నిలువెత్తు చిహ్నం. అత్యంత కీలకమైంది. అయితే ఈ ప్రాజెక్ట్ పై రెండు రాష్ట్రాల మధ్య జల వివాదం మళ్లీ రాజుకుంది. బనకచర్ల ప్రాజెక్టు పై ఏపీ మంత్రి నారా లోకేష్ ఇటీవలే చేసిన వ్యాఖ్యలు, దానికి తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావుఇచ్చిన కౌంటర్లతో ఈ అంశం రాజకీయంగా వేడెక్కింది. నేతల మధ్య మాటల యుద్ధం వల్ల సామాన్యులకు ఉపయోగం లేదు. ఈ ప్రాజెక్ట్ వల్ల రైతులకు లాభం చేకూరుతుందో లేదో చూడాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. కాళేశ్వరం వల్ల రైతులకు కనిపించని లాభాలు కూడా ఉన్నాయి. గత ఐదేండ్లలో సగటు రైతు కనీసం లక్ష రూపాయలు ఆదా చేశాడని అంచనా. ఎందుకంటే, భూగర్భ జలాలు నిలకడగా ఉండకపోతే, ప్రతి రైతు కొత్త బోరు వేయాల్సి వచ్చేది. తెలంగాణలో బోరు తవ్వడం అంటే కనీసం లక్ష రూపాయలు సమర్పించుకోవాల్సిందే. ఆ ఖర్చు తప్పించుకోవడం కూడా రైతుకి పెద్ద ఊరటే. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల పంటలే కాదు, తెలంగాణ గ్రామాల ఆర్థిక పరిస్థితి కూడా బాగా మారిపోయింది. రైతుల ఆదాయం పెరగడంతో వాళ్ల కొనుగోలు శక్తి కూడా పెరిగింది. కిరాణా, బట్టలు, ఎలక్ట్రానిక్స్, ఫ్రిజ్, వాషింగ్ మెషీన్, టీవీలు, అలాగే ఇల్లు కట్టేందుకు సిమెంట్, ఇనుము లాంటి వస్తువుల కోసం సమీప పట్టణాల్లో ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. దాంతో రిటైల్ షాపులు, రవాణా, కట్టడాల రంగాల్లో పట్టణాల్లో గిరాకీ పెరిగింది. ఇది ఉద్యోగాలు పెరగడానికి, చిన్న వ్యాపారాలు బలపడడానికి దోహదం చేస్తున్నది. కాబట్టి కాళేశ్వరం ఒక నీటిపారుదల పథకంమాత్రమే కాదు, ఇది తెలంగాణ రైతులపై వివక్షకు, నిరాదరణకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి నిలువెత్తు చిహ్నంగా చెప్పవచ్చు. ఇదిలా ఉండగా.. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జ్యుడీషియల్ కమిషన్ విచారణ పూర్తిచేసింది. కమిషన్‌కు నేతృత్వం వహించిన జస్టిస్ పినాకీచంద్రఘోష్ ప్రాజెక్టుపై తుది నివేదికను గురువారం ప్రభుత్వానికి సమర్పించారు. దాదాపు 650 పేజీలతో రూపొందించిన నివేదికను మూడు సంపుటాలుగా మార్చి సీల్డ్ కవర్‌లో బీఆర్కేభవన్‌లో ఇరిగేషన్‌శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్‌బొజ్జా కు అందజేశారు. అనంతరం ఆ నివేదికను ఆయన ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకృష్ణారావుఅందజేశారు. ఈ సమాచారాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఇరిగేషన్‌శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కి సైతం అందించారు. ఈ నివేదికను తొలుత క్యాబినెట్‌లో పెట్టి చర్చించే అవకాశముందని, తరువాత న్యాయ సలహా తీసుకొని అసెంబ్లీకి నివేదించనున్నట్టు సమాచారం. ఆ తరువాతే తదుపరి చర్యలను చేపట్టే అవకాశమున్నట్టు తెలుస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్‌లో 7వ బ్లాక్‌లోని 20, 21వ పిల్లర్లు 2023 అక్టోబర్21న కుంగుబాటుకు గురైన విషయం తెలిసిందే.

# గత పాలన సైకో పాలన ఆర్థిక విధ్వంసం చేసి అందరినీ ఇబ్బంది పెట్టారు



ప్రకాశం జిల్లా: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత వైసీపీ పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పాలకులు పెన్షన్లు ఇవ్వకుండా ఎగ్గొట్టారని, ఎన్నికల ముందు రాక్షస పాలన చూశామని వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో ఇబ్బందిపడుతూ పెన్షన్లు పెంచారని అయితే కూటమి పాలనలో ఒక్కసారే పెన్షన్లు పెంచామని ప్రజలకు వివరించారు. ఐదేళ్లు ఏపీ ప్రజలు సైకో పాలన చూశారని సీఎం చంద్రబాబు కామెంట్స్ చేశారు. గత పాలనలో అందరినీ ఇబ్బందిపెట్టారని.. అందుకే, వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్ పొత్తు కోసం ముందుకువచ్చారని, రాష్ట్ర ప్రయోజనాల కోసమే బీజేపీతో పొత్తు పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇంటికో వ్యాపారవేత్తప్రకాశం జిల్లాలో సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన అన్నదాత సుఖీభవ పథకానికి దర్శి నియోజకవర్గం తూర్పువీరాయపాలెం గ్రామం నుంచి ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటికి ఒక వ్యాపారవేత్తని తయారు చేయాలని ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఇంటికొక సాఫ్ట్వేర్ ని తయారు చేయాలని ఆలోచన చేశామని, ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా సాఫ్ట్వేర్లు మనవాళ్లే ఉన్నారన్నారు. వాట్సాప్ గవర్నెన్స్అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెడతామని కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతపురం కేంద్రంగా రీజనల్ కేంద్రాలు పెడతామని, ప్రతి ఒక్కరిని ప్రోత్సహిస్తామని తెలిపారు. ఏ సర్టిఫికెట్ కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రకృతి సేద్యంతోనే ఆరోగ్యంఅలాగే, రైతు కూలీలు చిక్కడం లేదని వ్యవసాయంలో టెక్నాలజీని తీసుకొచ్చినట్లు తెలిపారు. పంటలకు ఎరువులు ఎక్కువ వేయడం వల్ల క్యాన్సర్ భారిన పడుతున్నారని, కాబట్టి, ప్రకృతి సేద్యం ఆరోగ్యానికి మంచిదని, వందేళ్లు జీవించడం గ్యారెంటీ అని చంద్రబాబు వివరించారు. ఎన్టీఆర్ రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చిన తర్వాతే అందరూ అన్నం తిన్నారని గుర్తు చేశారు. గతంలో డబ్బున్న వాళ్ళ ఇళ్లల్లోనే బిఎస్ఎన్ఎల్ ఫోన్లు ఉండేవని, ప్రధాని వాజ్ పాయ్‌ని మెప్పించి డీలిమినేషన్ చేమని.. ఇప్పుడు అందరికీ చేతుల్లోకి సెల్‌ఫోన్లు వచ్చాయని తెలిపారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో బిగ్‌బాస్ అరెస్ట్ ఖాయం



గుంటూరు జిల్లా: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో బిగ్‌బాస్ జగన్‌ను కూడా ఆధారాలు దొరకగానే సిట్ అధికారులు అరెస్ట్ చేస్తారని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఏపీలో లిక్కర్ స్కామ్ జరిగిందని అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ఈ స్కాంలో ఆధారాలు లేకుండా వైసీపీ ఎంపీ మిధున్ రెడ్డిని అరెస్టు చేయరని తెలిపారు. ఈ స్కామ్‌లో సిట్ అధికారులు అన్ని ఆధారాలు సేకరిస్తుందని వెల్లడించారు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్. శనివారం గుంటూరు జిల్లాలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో పెమ్మసాని మాట్లాడారు. తమ ప్రభుత్వంలో సూపర్ సిక్స్‌తో పాటు అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, పథకాలకు రూ.50,000ల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. గత జగన్ ప్రభుత్వంలో రూ.1000లు పింఛన్ పెంచడానికే ఐదేళ్లు పట్టిందని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ. 13000 మాత్రమే ఇచ్చిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం అన్నదాత సుఖీభవలో రూ. 20,000 ఇస్తున్నామని వెల్లడించారు. కేంద్రం ప్రభుత్వంతో కలిపి అన్నదాత సుఖీభవ మూడు విడతల్లో ఇస్తున్నామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎక్కడ హామీలు అమలు చేయలేదో చెప్పాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రశ్నించారు.

# ఏపీలో బీహార్ తరహా పరిస్థితులు : వైసీపీ నాయకుల ఆరోపణ



అమరావతి : ఏపీలో బీహార్ తరహా పాలన కొనసాగుతుందని వైసీపీ నాయకులు ఆరోపించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం బదులు లోకేష్ రాసిన రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని దుయ్యబట్టారు. ఏపీలోని కుప్పం నియోజకవర్గంలోని రామకుప్పం ఎంపీటీసీ ఎన్నికకు నామినేషన్‌ను వేసేందుకు వెళ్లిన దళిత మహిళ నుంచి నామినేషన్ల పత్రాలను బలవంతంగా తీసుకెళ్లడాన్ని నిరసిస్తూ వైసీపీ నాయకులు శనివారం ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నిని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైసీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మనోహర్ రెడ్డి, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు మీడియాతో మాట్లాడారు. రామకుప్పం ఎన్నికను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. మహిళల గౌరవం గురించి పదేపదే మాట్లాడే సీఎం చంద్రబాబు సొంత నియోజకవర్గంలోనే దళిత మహిళ నామి నేషన్‌ను అడ్డుకోవడం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు అద్దం పడుతుందని అన్నారు. స్టేషన్‌లో ఫిర్యాదు ఇస్తే తీసుకోవడం లేదని ఆరోపించారు. వైసీపీ డిజిటల్ లైబ్రరీ పెట్టామని, ఏకపక్షంగా వ్యవహరిస్తున్న వారి పేర్లు డిజిటల్ లైబ్రరీలో చేర్చుతున్నామని అధికార పార్టీకి అడుగులకు మడుగులొత్తే వారు జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. ఏడాది కాలంలోనే కూటమి పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని పేర్కొన్నారు

# అమర్నాథ్ దిగజారి మాట్లాడుతున్నారు ఎంపీ శ్రీభరత్ ఫైర్



విశాఖపట్నం: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తమను విడదీసేలా వైసీపీ నేతలు కుయుక్తులు పన్నుతున్నారని తెలుగుదేశం విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ ఆరోపించారు. బాలకృష్ణకు, మెగా ఫ్యామిలీకి మధ్య వైరుధ్యం ఉన్నట్లు చూపించే ప్రయత్నం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. (శనివారం) విశాఖపట్నం వేదికగా ఏబీఎన్‌తో ఎంపీ శ్రీభరత్ మాట్లాడారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాటల వల్లే 95 వేల ఓట్లతో ఓడిపోయారని విమర్శించారు ఎంపీ శ్రీభరత్. అమర్నాథ్ ఆరోపణలపై స్పందించాలంటే తనకు అవమానంగా ఉంటుందని ఎంపీ శ్రీభరత్ చెప్పుకొచ్చారు. డిగ్నిటీ లేకుండా మాట్లాడితే తాము సమాధానం ఇవ్వలేమని తెలిపారు. గుడివాడ అమర్నాథ్ దిగజారి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అమర్నాథ్ లాగా తాము దిగజారి మాట్లాడమని పేర్కొన్నారు. దిగజారి మాట్లాడే వాళ్లను జగన్ ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. కేవలం కుల సమీకరణాల కోసమే గత వైసీపీ ప్రభుత్వం డిప్యూటీ ముఖ్యమంత్రి పదవులను ఇచ్చిందని ఆక్షేపించారు. గతంలో పదవులను ఇచ్చారు తప్పా అధికారాలను జగన్ ఇవ్వలేదని విమర్శించారు. సింగపూర్‌తో చంద్రబాబుకు ఉన్న గత పరిచయాల వల్ల ఏపీలో పెట్టుబడులు వస్తున్నాయని ఉద్ఘాటించారు. ఏపీ ప్రజలకు తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్వేచ్ఛ దొరికిందని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు.

# దిగ్విజయంగా 'తానా' మూడు రోజుల అన్నదానం




రేపల్లె, ఆగష్టు 2 : ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో నిర్వహిస్తున్న కమ్యూనిటీ సేవా కార్యక్రమాల్లో భాగంగా రేపల్లెలో మూడు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద ఉన్న పేదలకోసం తానా ఫౌండేషన్ 'అన్నపూర్ణ' కార్యక్రమాన్ని గతంలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా అభాగ్యులకు అవసరం వున్న చోట భోజనాన్ని అందిస్తున్నారు. తానా ఫౌండేషన్ మాజీ అధ్యక్షులు శశికాంత్ వల్లేపల్లి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని ఇప్పుడు రేపల్లెలో నిర్వహించారు. ఈ సందర్భంగా తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి మాట్లాడుతూ, తానా తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలకోసం ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తోంది.. అన్నీ దానాల్లో కన్నా అన్నదానం మిన్న అన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని అన్నపూర్ణ పేరుతో పేదలకు అన్నదానం చేస్తున్నామని చెప్పారు. 'మూడు రోజుల పాటు, అన్నార్తులందరికి శ్రద్ధ, ప్రేమతో తానా వాలంటీర్‌లు భోజనాలు వడ్డించారు. పండుగ విందు కంటే ఏమాత్రం తక్కువ కాని భోజనాన్ని పెట్టారు. మెనూ సమృద్ధిగా, వైవిధ్యంగా ఉంది' అని ఆయన తెలిపారు. 'ఇందులో ప్రతిరోజూ వివిధ రకాలతో కూడిన కూరలు, పిండి వంటలు ఉన్నాయి. ఈ కార్యక్రమం ఏదో పేరు కోసం అన్నదానం చేసినట్టు తూతూ మంత్రం లాగ కాకుండా, కృతజ్ఞత, సమాజ స్ఫూర్తితో నిండిన పండుగలా అన్న వితరణ కార్యక్రమం నిర్వహించాం. ఈ సేవా కార్యం మరోసారి సమాజానికి తిరిగి ఇవ్వడం, ఒకరినొకరు ఆప్యాయంగా చూసుకునే తెలుగు సంప్రదాయాన్ని కాపాడుకోవడం కోసం తానా నిబద్ధత ప్రదర్శిస్తుంది' అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన చంద్రశేఖర్ కంతేటి టీంకు తానా ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్, అమెరికన్ స్కూల్ కమిటీ సభ్యులు కృష్ణ ప్రసాద్ సోంపల్లి కృతజ్ఞతలు తెలిపారు. అవసరమైన వారికి ఆసరాగా ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో నిర్వహిస్తూనే ఉంటామని సోంపల్లి చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన తానా ఎగ్జిక్యూటివ్ కమిటీ వారికి, తానా బోర్డు అఫ్ డైరెక్టర్స్ కి, తానా ఫౌండేషన్ ట్రస్టీ ఠాగూర్ మల్లినేని, తానా స్పెషల్ ప్రాజెక్ట్స్ కోఆర్డినేటర్ నాగ పంచుమర్తికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతిఫలాపేక్ష లేకుండా, నిస్వార్థంగా సేవా కార్యక్రమాలకి శ్రీకారం చుట్టిన తానా అన్నవితరణ కార్యక్రమానికి రేపల్లె స్థానికులు ప్రశంసలు కురిపించారు.

# రాజధాని అమరావతిలో ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటన



అమరావతి : ఏపీ రాజధాని అమరావతిలో బసవతారకం ఆస్పత్రి నిర్మాణానికి ముందడుగు పడింది. రాష్ట్రంలో ఆహాస్పిటల్ నిర్మాణానికి ముహూర్తం ఖరారు చేసినట్టు నటుడు బాలకృష్ణ తెలిపారు. రాజధాని అమరావతి ప్రాంతంలోని తుళ్లూరు మండలం.. అనంతవరంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పర్యటించారు. బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన 20 ఎకరాల భూమిని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ ఆస్పత్రి నిర్మాణానికి ఈ నెల 13న సీఎం చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బాలకృష్ణ మాట్లాడుతూ భగవంత్ కేసరి సినిమాకి ఉత్తమ తెలుగు చిత్రం విభాగంలో జాతీయ అవార్డు రావడం గర్వకారణమని చెప్పారు. మహిళా సాధికారతపై బలమైన సందేశం ఇచ్చే చిత్రంగా భగవంత్ కేసరి నిలిచిందని పేర్కొన్నారు. "సినిమాలు అయినా, ఆస్పత్రులు అయినా.. ప్రజల్లో చైతన్యం కలిగించడమే మా లక్ష్యం అని స్పష్టం చేశారు. బసవతారకం ఆస్పత్రి దేశస్థాయిలో గుర్తింపు పొందింది బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి దేశంలోనే టాప్ 3,4 హాస్పిటళ్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. అక్కడ అవలంబించే చికిత్సా విధానాలు ఇప్పుడు జాతీయస్థాయిలో అనుసరించబడుతున్నాయి. అమరావతిలో కూడా అదే స్థాయిలో ఆస్పత్రిని నిర్మించబోతున్నాం. వీలైనంత త్వరగా అమరావతిలో నిర్మాణం ప్రారంభిస్తాంఅని బాలకృష్ణ తెలిపారు.

# లోకేశ్ బరువు తగ్గాడు కానీ బుద్ధి మాత్రం పెరగలేదు గుడివాడ అమర్‌నాథ్ సెటైర్లు



అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు.. కమల్ హాసన్‌ను మించి పోయాడని మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ విమర్శించారు. లోక నాయకుడు కమల్ హాసన్ అయితే.. లోక మాయకుడు చంద్రబాబు, దశావతారాలు చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. విశాఖపట్నంలో శనివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బాబు ఏక్ నంబర్, బేటా దస్ నంబర్ అంటూ మంత్రి లోకేశ్‌పైనా సంచలన కామెంట్లు చేశారు. మామను వెన్నుపోటు పొడిచి చంద్రబాబు సీఎం అయ్యారంటూ దుయ్యబట్టారు. చంద్రబాబు సింగపూర్ పర్యటనపై గుడివాడ అమర్‌నాథ్ విమర్శలు గుప్పించారు. 1995 నుంచి చంద్రబాబుకు సింగపూర్‌తో సంబంధాలు ఉన్నాయని నారా లోకేశ్ అంటున్నారని తెలిపారు. మేం కూడా ఎప్పట్నుంచో అదే చెబుతున్నామని.. సింగపూర్‌లో బాబుకు ఉన్న సంబంధాలేంటో అందరికీ తెలుసని అన్నారు. చంద్రబాబు 30 ఏళ్లలో 58 సార్లు సింగపూర్‌కు వెళ్లారని.. అక్రమంగా దోచుకున్నది దాచుకోవడానికే చంద్రబాబు సింగపూర్ వెళ్లారని ఆరోపించారు. అక్కడికి వెళ్లి సాధించిందేంటని నిలదీశారు. సింగపూర్‌లో ఈశ్వరన్ మీకు బిజినెస్ పార్టనర్ కాదా అని నిలదీశారు. అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో ఏం సాధించారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై బహిరంగంగా చర్చించండని అన్నారు. రెండు రోజులుగా వైఎస్ జగన్, వైసీపీపై పడి చంద్రబాబు, లోకేశ్ ఏడుస్తున్నారని గుడివాడ అమర్‌నాథ్ విమర్శించారు. సింగపూర్ పర్యటనకు వెళ్లి సాధించిందేమీ లేక.. ఇక్కడ ప్రజలకు ఏం సమాధానం చెప్పాలో తెలియక జగన్‌పై పడిపోతున్నారని అన్నారు. నారా లోకేశ్ బరువు తగ్గాడు తప్ప.. బుద్ధి మాత్రం పెరగలేదని ఎద్దేవా చేశారు. బాబును మించిన అబద్ధాల కోరులా లోకేశ్ తయారయ్యారని విమర్శించారు. సింగపూర్‌లో ఎవరో ఈ మెయిల్ ద్వారా కంప్లయింట్ పెట్టారంట.. తీరా ఆ ఫిర్యాదు ఎవరు చేశారని చూస్తే టీడీపీ సానుభూతిపరుడే కావడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇవన్నీ కూడా వైసీపీ ఖాతాలో వేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.

# స్వాధీనం చేసిన రూ.11 కోట్లు బ్యాంకులో జమ



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం ద్వారా పట్టుబడిన రూ.11 కోట్లు బ్యాంకులో సిట్ అధికారులు (శనివారం) డిపాజిట్ చేశారు. ఆ నోట్లను వీడియో తీయాలని, విడిగానే ఉంచాలని ఏసీబీ కోర్టులో రాజ్ కసిరెడ్డి తరపు న్యాయవాదులు పిటీషన్ వేశారు. అన్ని నోట్ల కట్టలను ఫొటోలు, వీడియో తీయించినట్లు కోర్టుకు సిట్ అధికారులు తెలిపారు. బ్యాంకులో డిపాజిట్ చేసిన రూ.11 కోట్లను విడిగానే భద్రపరచాలని సిట్‌కు ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల కాపీలను బ్యాంకు అధికారులకు కసిరెడ్డి తరపు న్యాయవాదులు అందజేశారు.

# పొలంలో దిగి వరినాట్లు వేసిన ఏపీ హోంమంత్రి



ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత పొలంలో దిగి వరి నాట్లు వేశారు. విజయనగరం జిల్లా గజపతినగరం మార్కెట్ యార్డులో నిర్వహించిన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ తొలి విడత నిధుల పంపిణీ కార్యక్రమానికి అనిత వెళ్లారు. ఈ సందర్భంగా మార్గమధ్యలో పురిటిపెంట, మధుపాడ సరిహద్దుల్లోని పొలంలో దిగి వరినాట్లు వేశారు. అనంతరం రైతులు, వ్యవసాయ కూలీలతో మాట్లాడి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గజపతినరంలో అన్నదాత సుఖీభవ నిధుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం వైఎస్ జగన్‌పై విమర్శలు గుప్పించారు. పొగాకు రైతుల దగ్గరికి వెళ్లిన జగన్. కేజీకి, టన్నుకు తేడా తెలియకుండా మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. రాజకీయం చేసేందుకు వైసీపీ నాయకులు వ్యవసాయాన్ని అడ్డుపెట్టుకున్నారని ఆరోపించారు. రైతుల విషయంలో రాజకీయం చేయరాదని హితవుపలికారు. కూటమి ప్రభుత్వం రైతు కుటుంబాలకు మేలు చేసే విధంగా కార్యక్ర మాలు నిర్వహిస్తే ఉద్దేశపూర్వకంగా అడ్డుతగులు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం అంటే చంద్రబాబుకు చాలా ఇష్టమని వంగలపూడి అనిత అన్నారు. రీసర్వేలో రైతుల ఇబ్బందులు తెలిపారు. రైతన్నలు సాంకేతికతను వినియోగించుకోవాలని, ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలని కోరారు.

# నైట్ పార్టీలకు వెళ్తే గ్యాంగ్‌రేప్ జరగొచ్చు ట్రాఫిక్ పోలీసుల పోస్టర్లపై విమర్శలు




**అహ్మదాబాద్:** గుజరాత్‌లోని అహ్మదాబాద్ ట్రాఫిక్ పోలీసులు భద్రతలో భాగంగా సిటీలో పెట్టిన పోస్టర్లు వివాదానికి దారి తీశాయి. ఇంట్లోనే ఉంటే, అత్యాచారాలు జరగవని వెలసిన పోస్టర్లపై విమర్శలు వస్తున్నాయి. సిటీలోని కొన్ని ప్రాంతాల్లో ఆ పోస్టర్లను పెట్టారు. దీంతో గుజరాత్ మహిళ భద్రతపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అర్ధరాత్రి పార్టీలకు హాజరుకావొద్దు అని, ఒకవేళ పార్టీలకు వెళ్తే అత్యాచారం లేక గ్యాంగ్ రేప్ జరిగే అవకాశాలు ఉన్నట్లు పోస్టర్లలో రాశారు. చీకటి, నిర్జన ప్రదేశానికి స్నేహితుడితో వెళ్లవద్దు అని, ఎందుకంటే రేప్ కానీ, గ్యాంగ్ రేప్ కానీ జరిగే అవకాశం ఉన్నట్లు పోస్టర్లలో హెచ్చరించారు. నగరంలోని సోలా, చంద్‌లోదియా ప్రాంతాల్లోని రోడ్ డివైడర్లపై పెట్టారు.ఆ పోస్టర్లపై విమర్శలు రావడంతో వాటిని తొలగించారు. రోడ్డు భద్రత కోసం సిటీ ట్రాఫిక్ పోలీసులు ఆ పోస్టర్లను పెట్టినట్లు డీసీపీ నీతా దేశాయ్ తెలిపారు. ట్రాఫిక్ పోలీసుల అనుమతితో సతర్కతా అనే ఎన్జీవో ఆ వివాదాస్పద పోస్టర్లను తయారు చేసింది. స్కూల్, కాలేజీ పిల్లల్లో ట్రాఫిక్ అవగాహన కల్పించేందుకు ఓ ఎన్జీవో తమను ఆశ్రయించిందని, కానీ వివాదాస్పద పోస్టర్లను తమకు చూపించలేదని ఆ డీసీపీ తెలిపారు. అయితే పోస్టర్లకు చెందిన అంశాన్ని తమ దృష్టికి తీసుకురాగానే వాటిని తొలగించినట్లు ఆమె చెప్పారు.

# మోదీ పేరు చెప్పమని నన్ను బలవంతం పెట్టారు ప్రజ్ఞా ఠాగూర్ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** మాలేగావ్ పేలుళ్ల కేసులో నిర్దోషిగా బయటపడిన బీజేపీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ పేర్లు చెప్పమని ఇన్వెస్టిగేటర్లు తనను బలవంతం చేశారని వెల్లడించారు. మాలేగావ్ పేలుళ్ల కేసులో ముంబై ప్రత్యేక కోర్టు గురువారంనాడిచ్చిన తీర్పులో ప్రజ్ఞా ఠాగూర్, లెఫ్టినెంట్ కల్నర్ ప్రశాంత్ శ్రీకాంత్ పురోహిత్, మరో ఐదుగురిని నిర్దోషులుగా ప్రకటించింది.ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌ను అరెస్టు చేయాల్సిందిగా సీనియర్ అధికారులు తనకు ఆదేశాలిచ్చారనియాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ మాజీ అధికారి మహబూబా ముజావర్ ఇప్పటికే సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారుల ఆదేశాలు పాటించేందుకు నిరాకరించడంతో తనపై కేసులు బనాయించారని, అయితే వాటి నుంచి తాను బయటపడ్డానని చెప్పారు. కేసును తప్పుదారి పట్టించేందుకు, సఫ్రాన్ టెర్రర్ కేసుగా ఈ ఘటనను చిత్రీకరించేందుకు ప్రయత్నం



జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజ్ఞా ఠాకూర్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.టార్చర్ పెట్టారు.ప్రజ్ఞా ఠాగూర్ శనివారంనాడు మీడియాతో మాట్లాడుతూ 'బీజేపీ సీనియర్ నేత రామ్ మాధవ్‌తో సహా పలువురు పేర్లు చెప్పమని వాళ్లు (ఇన్వెస్టిగేటర్లు) నన్ను టార్చర్ పెట్టారు. నా ఊపరితిత్తులు దెబ్బతిన్నాయి. అక్రమంగా నన్ను ఆసుపత్రిలో నిర్బంధించారు. ఈ విషయాలన్నీ నేను రాసే స్టోరీలో ఉంటాయి. కానీ నిజాన్ని ఎన్నటికీ దాయలేదు. నేను గుజరాత్‌లో నివసిస్తున్నాను. అందుచేత వాళ్లు నన్ను నరేంద్ర మోదీ పేరు చెప్పమన్నారు. వాళ్ల నాతో అబద్ధం చెప్పించాలనుకుంటున్నందున నేను ఎవరి పేర్లు చెప్పలేదు' అని చెప్పారు. యోగి ఆదిత్యనాథ్, భాగవత్, ఇంద్రేష్ కుమార్ పేర్లు కూడా చెప్పమని విచారణాధికారులు తనను బలవంతం చేశారని ప్రజ్ఞా ఠాగూర్ చెప్పారు. తాము చెప్పమన్న పేర్లు చెబితే నిన్ను కొట్టమని కూడా వాళ్ల తనకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారని తెలిపారు.

# బూత్ లెవల్ అధికారుల పారితోషికాన్ని డబుల్ చేసిన కేంద్ర ఎన్నికల సంఘం




**బీహార్ :**అసెంబ్లీ ఎన్నికల కు ముందు కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల విధుల్లో ని సవరించింది. 2015 తర్వాత ఈసీ ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల పారితోషికాలను సవరించడం ఇదే తొలిసారి. తాజా సవరణ ప్రకారం బూత్ లెవల్ అధికారుల పారితోషికాన్ని ఈసీ ఏకంగా రెండింతలు చేసింది. 2015 నుంచి ఇప్పటివరకు బూత్ లెవల్ అధికారులకు పారితోషికంగా రూ.6 వేలు ఇస్తుండగా ఇప్పుడు దాన్ని రూ.12 వేలు చేసింది.అదేవిధంగా ఓటర్ల జాబితాను సరిచూసినందుకు బీఎల్‌వోలకు గతంలో రూ.1000 ఇన్సెంటివ్‌గా ఇచ్చేవారు. ఇప్పుడు ఆ ఇన్సెంటివ్‌ను రూ.2 వేలకు పెంచారు. ఇక బీఎల్‌వో సూపర్‌వైజర్లకు గతంలో రూ.12 వేలు పారితోషికంగా ఇస్తుండగా ఇప్పుడు దాన్ని రూ.18 వేలు చేశారు. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల కు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల కు గతంలో ఎలాంటి గౌరవభృతి ఇచ్చేవారు కాదు. కానీ ఇప్పుడు ఈఆర్‌వోలకు రూ.25 వేలు, ఏఈఆర్‌వోలకు రూ.30 వేలు గౌరవభృతి ఇవ్వనున్నారు.అదేవిధంగా బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో జరిగిన ఓటర్ల జాబితా అత్యవసర సవరణ కోసం పనిచేసిన బూత్ లెవల్ అధికారులకు కూడా ఎన్నికల సంఘం రూ.6 వేలు ప్రత్యేక ఇన్సెంటివ్‌గా ప్రకటించింది.

# నేను రాజును కాను కావాలనుకోవడం లేదు రాహుల్ గాంధీ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శనివా రం యాన్యువల్ లీగల్ కాన్క్లేవ్‌లో పాల్గొన్నారు. రాహుల్ ప్రసం గం సభలో ఆయన మద్దతుదారులు నినదించారు. 'ఇస్ దేశ్ కా రాజా కైసా హై.. రాహుల్ గాంధీ జైసా హై' అని పలువురు నినదించగా దానికి రాహుల్ గాంధీ స్పందిస్తూ.. తాను రాజును కాదని.. కావాలని అనుకోవడం లేదన్నారు. అయినా పలువురు అలాగే నినాదాలు చేశారు. తాను రాజుగా మారాలని కూడా కోరుకోవడం లేదని.. తాను రాజును వ్యతిరేకిస్తున్నానని.. నేను ఆ భావనకు కూడా వ్యతిరేకినన్నారు. రాహుల్ గాంధీ గతంలో ప్రధానిని ఉద్దేశించి 'రాజు'గా అభివర్ణిస్తూ ప్రజల గొంతుక వినడం లేదంటూ ఆరోపించారు. 'రాజ్యాంగ సవాళ్లు : దృక్కోణాలు, మార్గాలు' అనే థీమ్ వని వారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో లీగల్ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘంపై మరోసారి విమర్శలు గుప్పించారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ ఇప్పటికే చచ్చిపోయిందని మండిపడ్డారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని.. దాదాపు 70 నుంచి వంద స్థానాల్లో రిగ్గింగ్ జరిగి ఉండవచ్చన్నారు. ఒకవేళ 15 సీట్లలోనే రిగ్గింగ్ జరిగి ఉంటే మోదీకి ప్రధానిగా అవకాశమే లభించేది కాదన్నారు. స్వల్ప మెజారిటీతో మోదీ ప్రధాని పీఠాన్ని అలంకరించారన్న విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఇంకా తక్కువగా సీట్లు వచ్చి ఉంటే ఆయన ప్రధాని పీఠం వరకు వెళ్లేవారు కాదన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని ఒక అసెంబ్లీ స్థానంలో ఉన్న ఓటర్ల ఫొటోలు, పేర్లను తమ పార్టీ తనిఖీ చేయగా మొత్తం 6.5 లక్షల ఓటర్లలోని 1.5 లక్షలలో ఓటర్లు



నకిలీయేనని తేలిందని రాహుల్ తెలిపారు. ఈ సమాచారాన్ని కాంగ్రెస్ విడుదల చేశాక ఎన్నికల వ్యవస్థలో ప్రకంపనలు రావడాన్ని అందరూ చూస్తారన్నారు.అధికార బీజేపీ కోసం ఈసీ ఓట్ల చౌర్యానికి పాల్పడుతుందం టున్న రాహుల్‌గాంధీ తన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని రక్షణ మంత్రి హెచ్చరించారు. లేదంటే శనివారం పూట నిప్పుతో ఆడుకోవడమైనా ఆపాలని వార్నింగ్ ఇచ్చారు. ఆటం బాంబులా కుదిపేస్తుందన్న ఆయన.. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం కొందరి హస్తాల్లోకి వెళ్లిపోయిందని, దాని ఉనికే ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు.గతంలో తగిన సాక్ష్యాధారాలు లేక ఈ అంశంపై మాట్లాడలేకపోయేవాడి నన్నారు. తమ చేతలో ప్రస్తుతం వందశాతం సాక్ష్యాలు ఉన్నాయని.. అదే ధీమాతో ప్రస్తుతం మాట్లాడుతున్నానన్నారు. తాను లోక్‌సభ ఎన్నికల రిగ్గింగ్‌కు సంబంధించిన ఆధారాలను చూపిస్తే, కొందరు సంభ్రమాశ్చర్యాలకు గురవుతు న్నారని.. అదెలా సాధ్యమైందని ప్రశ్నిస్తున్నా రన్నారు.ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొ న్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదు అని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. కానీ, అది సాధ్యమేనని.. నిజంగానే జరుగుతోందన్నారు. 2014 నుంచే తనకు అనుమానంగా ఉందన్నారు. అప్పటి గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల విషయంలోనూ సందేహాలు ఉన్నాయన్నారు. పూర్తిగా మెజారిటీతో కొందరికి వచ్చినా ఏకపక్ష విజయాలు తనలో అనుమానాలు పెంచాయన్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లోనైతే కాంగ్రెస్‌కు ఒక్క లోక్‌సభ సీటు రాలేదని.. ఆయా ఆ ఫలితాలు తనను ఆశ్చర్యపరిచాయన్నారు.

# పారిశ్రామికవేత్తలపై దాదాగిరి అభివృద్ధికి అడ్డంకిగా మారుతోంది: సీఎం ఫడ్నవీస్

**ముంబై:** మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పారిశ్రామికవేత్తలపై దాదాగిరి పెరుగుతున్నదని అన్నారు. దీంతో అభివృద్ధికి ఆటంకం కలుగుతున్నదని ఆరోపించారు. పూణే మెట్రోపాలిటన్ రీజియన్ గ్రోత్ హబ్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడారు. పుణే అభివృద్ధికి 'దాదాగిరి' అతిపెద్ద అడ్డంకి అని అన్నారు. పరిశ్రమలపై ఒత్తిడి తీసుకురావడానికి లేదా కాంట్రాక్టులు ఇవ్వడానికి కొన్ని శక్తులు దాదాగిరి, బెదిరింపు వంటి చర్యలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. 'నేడు, కొంతమంది తాము సిఫార్సు చేసిన అభ్యర్థులను నియమించుకోవాలని, తమ నుంచి ముడి పదార్థాలను కొనుగోలు చేయాలని, తమ వారికి మాత్రమే కాంట్రాక్టులను కేటాయించాలని పరిశ్రమలపై ఒత్తిడి చేస్తున్నారు. ఈ రకమైన జోక్యం పూణే పురోగతికి ప్రధాన అడ్డంకిగా మారింది' అని అన్నారు.కాగా, ఈ బెదిరింపు మనస్తత్వాన్ని నిర్మూలించకపోతే, మహారాష్ట్రలో రెండవ అతిపెద్ద నగరం, దేశంలోని ప్రధాన ఆర్థిక కేంద్రాలలో ఒకటైన పూణే దాని నిజమైన అభివృద్ధి సామర్థ్యాన్ని సాధించలేదని ఫడ్నవీస్ తెలిపారు. పెట్టుబడిదారుల స్వేచ్ఛ దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ప్రభుత్వ స్థాయిలో ఇబ్బంది లేని వాతావరణాన్ని నిర్ధారించడం సరిపోదని అన్నారు. విస్తృత సామాజిక, రాజకీయ, పర్యావరణ వ్యవస్థలన్నీ వ్యాపారాలకు అనుకూలంగా ఉండాలని స్పష్టం చేశారు. అయితే స్థానికంగా రాజకీయ బలం ఉన్న ఏక్‌నాథ్ షిండే శివసేన వర్గం లేదా ఎంఎన్ఎస్ దాడుల గురించి ఫడ్నవీస్ ఈ వ్యాఖ్యలు చేశారా అన్నది అర్థం కాలేదు.



# తక్కువ శిక్ష వేయండి న్యాయమూర్తిని వేడుకుంటూ ఏడ్చేసిన ప్రజ్వల్ రేవణ్ణ


**బెంగళూరు :** అత్యాచారం కేసులో మాజీ ప్రధాని హెచ్‌డీ దేవగౌడ మనవడు.. హసన్ నియోజకవర్గానికి చెందిన జనతాదళ్ పార్టీ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ ను బెంగళూరు ప్రత్యేక న్యాయస్థానం దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. ఈ కేసులో శిక్షకు సంబంధించిన తుది తీర్పును కోర్టు నేడు వెల్లడించనుంది. ఈ నేపథ్యంలో ప్రజ్వల్ తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని వేడుకుంటూ ఆయన ముందు బిగ్గరగా ఏడ్చినట్లు తెలిసింది.హసన్ జిల్లాలోని హూలేనరసీపురలోని గన్నికాడ ఫామ్‌హౌస్‌లో పనిచేస్తున్న 48 ఏండ్ల పనిమనిషిపై రేవణ్ణ కొవిడ్ సమయంలో 2021లో రెండుసార్లు లైంగిక దాడి చేశారు. అంతేకాక ఆ దారుణాన్ని మొబైల్ ఫోన్‌లో రికార్డు చేశాడు. ఈ మేరకు బాధితురాలు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. రేవణ్ణ 2024 లోక్‌సభ ఎన్నికల్లో హసన్ నుంచి ఎంపీగా పోటీ చేశారు. ఆయన తరపున ప్రధాని నరేంద్రమోదీ కూడా ప్రచారం నిర్వహించారు.అదే సమయంలో మహిళలపై ప్రజ్వల్ సాగించిన లైంగిక దాడులకు సంబంధించిన వీడియోలు బయటకు రావడం, విస్తృతంగా ప్రచారం కావడం కర్ణాటకతో పాటు దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. దీంతో



రేవణ్ణపై లైంగిక దాడి, లైంగిక వేధింపులు తదితర నాలుగు వేర్వేరు కేసులను సిట్ నమోదు చేసింది. అప్పటికే ఆయన జర్మనీకి పారిపోయారు. జర్మనీ నుంచి వచ్చిన ఆయనను గత ఏడాది మే 31న అరెస్ట్ చేశారు. దీంతో గత 14 నెలలుగా ఆయన జైలులోనే ఉన్నారు.విచారణలో ఫోరెన్సిక్ నివేదికలు కూడా ఆ వీడియోలో ఉన్నది ప్రజ్వలే అని నిర్ధారించాయి. హసన్ ఎంపీ సీట్‌ను నిలబెట్టుకోవడంలో విఫలమైన రేవణ్ణను తర్వాత పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. పనిమనిషిపై అత్యాచార ఘటనే కాదు, ఆయనపై అశ్లీల వీడియోల కేసులు నమోదు అయ్యాయి. హసన్‌లోని అతని ఫామ్‌హౌస్ నుంచి 2,900 వీడియోలు ఉన్న పెన్‌డ్రైవ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై ఆయనపై మూడు కేసులు నమోదయ్యాయి. సాక్షాత్తు ప్రజ్వలే పలు వీడియోలను చిత్రీకరించినట్టు ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి. మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టే ప్రత్యేక కోర్టు రేవణ్ణ కేసులో నిన్న తీర్పు చెప్పింది. ఆయా కేసుల్లో ప్రజ్వల్ రేవణ్ణను బెంగళూరు ప్రత్యేక న్యాయస్థానం దోషిగా నిర్ధారించింది. రేవణ్ణకు మొత్తం నాలుగు కేసుల్లో శనివారం శిక్ష ఖరారు చేయనున్నట్టు ప్రత్యేక న్యాయస్థానం జడ్జి సంతోష్ గజానన్ భట్ తెలిపారు.

# న్వర్ యాత్రలో ఘర్షణ సీఆర్పీఎఫ్ జవాన్‌పై కాల్పులు జరిపి హత్య

**చండీగఢ్:** కన్వర్ యాత్రకు వెళ్లిన సొంత గ్రామానికి చెందిన వ్యక్తులు, సీఆర్పీఎఫ్ జవాన్ మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో సెలవుపై గ్రామానికి వచ్చిన ఆయనపై కాల్పులు జరిపి హత్య చేశారు. ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. హర్యానాలోని సోనిపట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఖేరి దమ్కన్ గ్రామానికి చెందిన 30 ఏళ్ల కృష్ణన్ కుమార్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) జవాన్. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో అతడు విధులు నిర్వహిస్తున్నాడు. కొన్ని రోజుల కిందట సొంత గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కన్వర్ యాత్ర కోసం హరిద్వార్ చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఆర్పీఎఫ్ జవాన్ కృష్ణన్, వారి మధ్య ఘర్షణ జరిగింది.కాగా, ఈ గొడవ తర్వాత కృష్ణన్ సెలవుపై తన గ్రామానికి వచ్చాడు. జూలై 28న తెల్లవారుజామున ఇంటికి వెళ్తున్న అతడిపై కారులో వచ్చిన కొందరు వ్యక్తులు కాల్పులు జరిపి హత్య చేశారు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయారు.మరోవైపు సీఆర్పీఎఫ్ జవాన్ హత్యపై పోలీసులు కేసు నమోదు చేశారు. కన్వర్ యాత్ర కోసం హరిద్వార్ వెళ్లి కృష్ణన్‌తో గొడవ పడిన గ్రామానికి చెందిన వ్యక్తులు అతడ్ని చంపినట్లు దర్యాప్తులో తెలుసుకున్నారు. కారు డ్రైవర్ సాగర్, ప్రవీణ్ అలియాస్ మెంధక్, మోహిత్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.



# సోదరులతో కలిసి భర్త హత్యకు భార్య యత్నం అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడిన వ్యక్తి

**లక్నో:** ఒక మహిళ తన భర్తను చంపేందుకు సోదరులతో కలిసి కుట్రపన్నింది. దీంతో కొందరు గూండాలతో కలిసి అతడ్ని కొట్టారు. కాళ్లు, చేతులు విరగ్గొట్టారు. ఒక చోట గొయ్యి తవ్వి సజీవంగా పాతిపెట్టేందుకు ప్రయత్నించారు.అయితే ఒక వ్యక్తి అక్కడకు రావడంతో వారంతా పారిపోయారు. ఈ నేపథ్యంలో అదృష్టవశాత్తు అతడు బతికిపోయాడు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో ఈ సంఘటన జరిగింది. రాజీవ్ అనే వ్యక్తికి 2009లో సాధనతో పెళ్లి జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు. గ్రామంలో సొంత ఇల్లు ఉన్నది. అయితే భార్య బలవంతంపై బరేలీలోని అద్దె ఇంట్లో రాజీవ్ నివసిస్తున్నాడు. ఒక డాక్టర్ వద్ద అసిస్టెంట్‌గా అతడు పనిచేస్తున్నాడు.కాగా, భర్త రాజీవ్ హత్య కోసం భార్య సాధన కుట్రపన్నింది. భర్తను చంపాలని తన ఐదుగురు సోదరులకు చెప్పింది. ఈ నేపథ్యంలో కొంతమంది కిరాయి గూండాలతో కలిసి రాజీవ్‌ను హత్య చేసేందుకు వారు



ప్రయత్నించారు. జూలై 21న రాత్రి వేళ ఇంటి వద్ద ఉన్న అతడిపై 11 మంది వ్యక్తులు దాడి చేశారు. రాజీవ్‌ను కర్రలతో కొట్టారు. అతడి కాళ్లు, చేతులు విరగ్గొట్టారు. తీవ్రంగా గాయపడిన రాజీవ్‌ను సమీపంలోని అటవీ ప్రాంతానికి వాహనంలో తీసుకెళ్లారు. సజీవంగా పాతిపెట్టేందుకు అక్కడ గొయ్యి తవ్వారు. ఇంతలో ఒక వ్యక్తి అటు రావడం చూసి వారంతా అక్కడి నుంచి పారిపోయారు.మరోవైపు తీవ్ర గాయాలతో కదలలేక, కనీసం నోరు విప్పలేని స్థితిలో ఉన్న రాజీవ్‌ను ఆ వ్యక్తి చూశాడు. అంబులెన్స్ కోసం ఫోన్ చేశాడు. దీంతో అతడ్ని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, కోడలు, ఆమె సోదరులు తన కుమారుడ్ని కొట్టి చంపేందుకు ప్రయత్నించినట్లు రాజీవ్ తండ్రి తెలుసుకున్నాడు. దీంతో పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశాడు. తన కుమారుడి హత్యకు యత్నించిన అత్తింటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎదురుదాడితో...అక్రమాలను దాచలేము !



ఎదురుదాడి రాజకీయాల్లో ఇప్పుడు బిఆర్ఎస్, ఎపిలో వైకాపాలు ఆరితేరాయి. చేసిన తప్పులు, అప్పుల గురించి ఎవ్వరూ చర్చించుకోవద్దన్న పాలసీతో వీరు ఎదుటివారిపై బురదజల్లాలనే ప్రయత్నంలో ఉన్నారు. ఇద్దరూ ఒకే గూటి పక్షులుగా ఉన్నారు. ఎపిలో అప్పులు చేసి, బటన్ నొక్కుళ్లతో రాష్ట్రాన్ని దివాళా తీయించి, సొంత ఖజానా నింపుకున్న ఘనుడు జగన్. తెలంగాణలో కూడా కుటుంబం గుప్పిట్లో అధికారం పెట్టుకుని రాష్ట్రాన్ని దివాళా తీయించిన ఘనత కెసిఆర్ కుటుంబానిది. అంతేగాకుండా లెక్కకు మిక్కిలి అప్పులు చేసి ఇప్పుడేమో....మాకా సంగతే తెలియదన్న రీతిలో పోజులు పెడుతున్నారు. కెటిఆర్, హరీష్ రావుల విమర్శలు చూస్తుంటే సిగ్గేస్తోంది. జాలి కలుగుతోంది. ఎందుకంటే చేసిన తప్పులన్నీ చేసి, మళ్లీ తమదే అధికారం కనుక ఇవేవీ బయటపడవన్న ధీమాతో ఉండిపోయారు. కానీ ప్రభుత్వం మారడంతో అప్పులు, తప్పులు బయటకు తన్నుకు వస్తున్నాయి. వీటిని కప్పిపుచ్చుకునేందుకు రోజుకో అంశంపై విమర్శలు చేస్తున్నారు. గురుకులాలు, హాస్టళ్లు, రైతులు, బనకచర్ల, విద్యుత్ పంపిణీ తదితర అంశాలపై వీరు చేస్తున్న విమర్శలు అన్నీ ఇన్నీ కావు. నిజంగానే పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇవన్నీ బాగావుంటే, బాగుచేసివుంటే ఇప్పుడే పాపం ఎందుకు బద్దయలయ్యిందన్నది ప్రజలు ఆలోచించాలి. అన్నింటికి మించి కాళేశ్వరంలో లక్షకోట్లు తగలేశారు. వారికి రావాల్సిన ముడుపులు రావడంతో ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. అందుకే ఇవన్నీ ప్రజలు చర్చించుకోవద్దన్న భావనలో రోజూ బనకచర్లను ముందుకేసి విమర్శలు చేస్తున్నారు. సిఎం ప్రజల్లోకి రావడమెందుకు, ఆయన ప్రజలను కలవాల్సిన పనేముందని వాదించిన కెటిఆర్ ఇప్పుడు పనిచేసే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాడు. నవ్విపోదురు నాకేంటి అన్న చందంగా కెటిఆర్,హరీష్ రావుల విమర్శలకు హద్దూపద్దూ లేకుండా పోతోంది. అలాగే జగన్ తీరు కూడా అలాగే ఉంది. వీరు దోచుకోవడం అన్న స్కూళ్లో శిక్షణ పొంది వచ్చినవారు. ఇక కాళేశ్వరం నివేదిక చూస్తే ఆశ్చర్యం కలగమానదు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, వైఫల్యాల్లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్ర కీలకమని జస్టిస్ పినాకిచంద్ర ఘోష్ కమిషన్ తేల్చింది. ఈ విషయంలో ఆయన పాత్ర విస్మరించలేనిదని స్పష్టం చేసింది. ఆయనతోపాటు ఆనాటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అంతేకాకుండా.. అప్పటి సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, ఈఎన్‌సీలుగా పనిచేసినవారు, మరికొందరు అధికారులను కూడా వైఫల్యాలకు బాధ్యులుగా పేర్కొంటూ నివేదిక రూపొందించింది. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదమే తీసుకోలేదని తెలిపింది. బ్యారేజీలపై ముందుగానే నిర్ణయం తీసుకొని.. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదన్న సీడబ్ల్యూసీ నివేదికను కేవలం సాకుగా చూపించారని వెల్లడించింది. పైగా బ్యారేజీల నిర్మాణానికి ముందు భూ భౌతిక పరీక్షలను శాస్త్రీయ ప్రమాణాలతో జరపలేదని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారణ జరిపిన కమిషన్ గురువారం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా.. దానిని శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించేందుకు మంత్రివర్గం ఆమోదం తీసుకోలేదని, మంత్రివర్గ ఉపసంఘం వేసినా.. దీనికి, ఆ బ్యారేజీలకు సంబంధమే లేదని పీసీ ఘోష్ కమిషన్ తేల్చిందని తెలుస్తోంది. వీటి గురించి కెటిఆర్ మాట్లాడరు. హరీష్ రావు మాట్లాడరు. నోరుంది కదాని తప్పుడు మాటలతో మభ్య పెట్టే ప్రయత్నాల్లో ఈ ఇద్దరూ ఆరితేరారు. అయితే మంత్రివర్గ ఆమోదంతోనే బ్యారేజీలు నిర్మించినట్లు కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు టి.హరీశ్‌రావు, ఈటల రాజేందర్ చెప్పడం ఇంకా మోసం చేయడం తప్ప మరోటి కాదు. ఒక ఉద్యమ పార్టీగా ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయకుండా వారి నమ్మకాన్ని దెబ్బతీసింది. ఒక కుటుంబానికి వ్యాపార సామ్రాజ్యంగా మారిందనడానికి కాళేశ్వరం సహా అనేక ఉదాహరణలు ఉన్నాయి. గొర్రెల పంపిణీలో వేయికోట్ల మోసం అంటే ఎంత దారుణమో గుర్తించాలి. ఒక ఉద్యమ పార్టీ ఎంతగా అహంకారంగా ప్రవర్తించిందో చూసాం. ప్రజలు ఎలా మోసపోయారో చూసాం. ఇందుకు కాళేశ్వరం, గొర్రెలు, చేపలు, రైతుబంధు వంటి అన్ని పథకాలు చూడవచ్చు. సిఎం రిలీఫ్ ఫండ్ పేరుతోనూ మోసాలు సాగించారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేక అనవసరంగా గట్టిగా రంకెలు వేస్తోంది. ఒక్కో అవినీతి బయటపడ్డా కొద్దీ జీర్ణించుకోలేక పోతున్నది. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి కుటుంబం, ప్రతి యువకుడి ఆశయాల మీద చేసిన మోసపూరి రాజకీయం బహుశా చరిత్రలో ఎవరూ చేసివుండరు. ఒక నాయకుడు తప్పు చేస్తే దాన్ని ప్రజల ముందుకు తీసుకురావడం మీడియా బాధ్యత. కానీ ఇక్కడ పార్టీతో పాటు,ఓ కుటుంబం మోసం చేసింది. అయినా పదేళ్లుగా మీడియా ఈ విషయం ప్రసారం చేయలేదు. దాన్ని ఇప్పుడైనా ప్రశ్నించాలి. మీడియా స్వేచ్ఛను అణచివేయాలని చూసిన ఘనులు బిఆర్ఎస్ నేతలు. ప్రజాస్వామ్యంలో అది క్షమించదగినది కాదు. అసలు బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని నమ్ముకుని అమ్ముకోవడమెలాగో నేర్చింది. ఇన్ని తప్పులకు కారణమైన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేస్తున్న విమర్శలు...దగుల్బాజీ రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. నిరాశా నిస్పృహల్లో ఉంటూ ప్రస్తుత పరిస్థితిని చూసి తట్టుకోలేని మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అందుకే అసందర్భ ప్రేలాపనలు చేస్తున్నారు. రాజకీయాల్లో నీతిగా మాట్లాడటం బిఆర్ఎస్, వైకాపా నాయకులకు రాదు. వీరు పాలనార్హత లేనివారు. ప్రజల తీర్పును గౌరవించలేక, దాన్ని హేళన చేయడమంటే అది ప్రజల ను నిందించడమే అవుతుంది. జగన్, కెటిఆర్‌లు ఇది గమనించాలి. ప్రజలను అవమానిస్తున్న ఈ నేతలను ప్రజలు దూరంగా పెట్టాలి. బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో తెలంగాణకు సాధ్యమైనంత మోసం చేయమెలా అన్న రీతిలో పాలన సాగింది. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష మేరకు అసలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకుని రాలేకపోయింది. రైతులు అప్పుల్లోనే ఉన్నారు, యువత నిరుద్యోగంలో ఉన్నారు. రుణమాఫీ రాయితీల పేరుతో కొంతమంది మాత్రమే లబ్ధి పొందారు. పేపర్ లీకులు, గ్రూప్ పరీక్షల వాయిదాలు, పోలీస్ పరీక్షల గందరగోళం ఇవన్నీ యువత భవిష్యత్తును నాశనం చేశాయి. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ అప్పు రూ. 6.5 లక్షల కోట్లకు చేరింది. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇవన్నీ పేరుకి ప్రాజెక్టులు. కానీ అన్నీ అవినీతి పథకాలే.

---

# ట్రంప్ చెంప ఛెళ్లమనిపించిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్

**● డెడ్ ఎకానమీ అంటూ చేసిన ప్రకటపై ఎఐ దిమ్మతిరిగే సమాధనం**

**● భారత్ ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తోందని జవాబు**



**న్యూయార్క్,ఆగస్ట్2:** ప్రస్తుత సాంకేతిక యుగంలో ఓపెన్ ఏఐ, చాట్‌జీపీటీ– వంటి వాటికి ప్రత్యేక ఆదరణ ఉంది. ఎలాంటి ప్రశ్నలకైనా ఈ కృత్రిమ మేధస్సు ప్లాట్‌ఫామ్‌లు సమాధానం చెబుతు న్నాయి. తాజాగా ట్రంప్ భారత ఆర్థిక వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలపై ఇవి నిర్మొహమాటంగా ట్రంప్ చెంప ఛెల్లుమనేలా సమాధానం ఇచ్చాయి. భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసి ందే. ఇదే ప్రశ్నను పలు ఏఐ ప్లాట్‌ఫామ్‌లను అడగ్గా.. అవి చెప్పిన సమాధానాలు ట్రంప్ మూర్ఖత్వాన్ని తెలియచేశాయి. భారత్‌ది డెడ్ ఎకానమీయా అని ఐదు ప్రధాన అమెరికన్ ఏఐ ప్లాట్‌ఫామ్‌లను ప్రశ్నించగా.. వాటి సమాధానాలు ట్రంప్ వ్యాఖ్యలకు విరుద్ధంగా ఉన్నాయి. భారత ఆర్థికవ్యవస్థ పతనం కాలేదు. అది డైనమి క్. ఎంతో ప్రతిష్ఠాత్మకమైనది' అని చాట్‌జీపీటీ పేర్కొం ది. భారత్‌ది డెడ్ ఎకానమీ కాదు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందు తున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటని గ్రోక్ వెల్లడించింది. భారత ఆర్థిక వ్యవస్థ బలంగా వృద్ధి చెందుతుంది' –జెమిని తెలిపింది. ఇక, మెటా ఏఐ, కోపైలట్ లు కూడా ఇలాంటి సమాధానాలే ఇచ్చాయి. రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తుందనే కారణంతో భారత్‌పై 25శాతం సుంకం, పెనాల్టీలు విధిస్తున్నట్లు– ట్రంప్ ప్రకటించారు. దీన్ని ప్రకటించిన కొన్ని గంటల్లోనే మన ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. రష్యా, భారత్.. వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశ ముం దన్నారు. వారు ఎలాంటి వాణిజ్య సంబంధాలు కుదుర్చుకున్నా పట్టించుకోన న్నారు. ఈ వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. మరోవైపు, ట్రంప్ మాటలను లోక్‌సభ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సమర్థించారు. ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ఆ విషయాన్ని ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. దేశ ఆర్థిక, రక్షణ, విదేశాంగ విధానాన్ని భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం నాశనం చేసిందని ఆరోపించారు. అయితే, రాహుల్ వ్యాఖ్యలను సొంత పార్టీ నేతలు సైతం తప్పుబట్టడం గమనార్హం. ఈ క్రమంలో ఎఐ సమాధానాలు ట్రంప్‌కు, రాహుల్‌కు చెంపపెట్టులాంటివే.

---


# ఒబిసిలకు దామాషా కోటా ఎప్పుడో



ప్రజల భాగస్వామ్యం కాకుండా, ప్రజల కోసం కొంత మందితో ఏర్పడే ప్రభుత్వం కొందరిని పాలకులుగా, ఇతరులను పాలితులుగా తయారు చేయడం ఖాయం. ప్రజాస్వామ్య ప్రయోజనం దృష్టా ఈ పరిణామానికి స్వస్తి చెప్పాలి. నిర్దిష్టంగా చెప్పాలంటే ప్రజలు కేవలం ఓటర్లుగానే ఉండిపోరాదు. శాసన కర్తలు కావాలి. లేని పక్షంలో శాసన కర్తలు అయిన వారు ఓటర్లకు యజమానులవుతారు' బాబా సాహెబ్ అంబేద్కర్ 1919లో సౌత్ బరో కమిటీ ముందు వెలిబుచ్చిన అభిప్రాయమిది. భారతదేశంలో ఎన్నికల సంస్కరణలకు సంబంధించి సూచనలు, సలహాలు ఇవ్వడానికి ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వంచే నియమించిన కమిటీ సౌత్ బరో. ఆ కమిటీ ఎన్నికల నిర్వహణ, నియోజక వర్గాల ఏర్పాటు, ఓటర్ల అర్హత లాంటి అనేక అంశాలను పరిశీలించి నిర్ణయాలు చేయడానికి ఉద్దేశించింది. ఈ కమిటీ ముందు అనేక సంఘాలు, సంస్థలు, వ్యక్తులు హాజరై తమ తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అందులో భాగంగానే డాక్టర్ భీం రావు అంబేద్కర్ సుదీర్ఘమైన నివేదికను అందించారు. అప్పుడు ఆయన వయస్సు కేవలం 28 సంవత్సరాలు. అమెరికాలో తన చదువు ముగించుకొని వచ్చిన వెంటనే ఆయన హాజరైన మొట్టమొదటి కార్యక్రమం కూడా. అంతేకాకుండా, అప్పటి వరకు ఓటు హక్కు గురించి మాత్రమే చర్చ జరుగుతున్నది. అది కూడా ఉన్నత వర్గాలు ప్రత్యేకించి ఉన్నత హెూదా, ఉన్నత ఆదాయ వర్గాలు మాత్రమే పాల్గొనేలా నిర్ణయాలు జరిగాయి. అయితే బాబాసాహెబ్ అంబేద్కర్ ఓటర్ల అర్హతపై కూడా చాలా స్పష్టమైన అభిప్రాయం చెప్పారు. కేవలం ఆదాయ వర్గాలు, హెూదాలు కలిగిన వాళ్లకు మాత్రమే కాకుండా సార్వత్రిక ఓటు హక్కు ఉండాలని వాదించారు.

---

# తెలుగు రాష్ట్రాలకు తీరని ఆశాభంగం



దేశంలో 2026 తరువాత నిర్వహించే మొదటి జనాభా లెక్కల ప్రకారం తదుపరి నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం అవుతుండగా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ చట్టం 2014లో ఇచ్చిన హామీల మేరకు తమ అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెరుగుతుందని నిరీక్షిస్తున్నాయి. అయితే ఈ పరిస్థితిలో ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఈ రెండు తెలుగు రాష్ట్రాల ఆశలపై నీళ్లుజల్లింది. 2014 చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 175 నుంచి 225కు పెరుగుతాయి. అలాగే తెలంగాణలో 119 నుంచి 153 కు పెరుగుతాయి. అయితే ఈ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ 20202021లో కరోనా మహమ్మారి విజృంభణతో పాటు మరికొన్ని కారణాల వల్ల ప్రారంభం కాలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను అనేక సార్లు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చింది. రెండు రాష్ట్రాల విభజన తరువాత నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని (%ంశీశ్రీజవ వఇఅఅఅస్త్ర జూతీశీఎశ్రీవఎం%) కేంద్ర హెూం మంత్రిత్వశాఖ నిర్వహించిన సమావేశాల్లోను, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆధ్వర్యాన జరిగిన దక్షిణ జోన్ కౌన్సిల్ సమావేశాల్లోనూ ఎప్పటికప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రస్తావించింది. చట్టంలోని సెక్షన్ 26 కింద రెండు తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు వీలవుతుందని గుర్తు చేస్తూ అప్పటి తెలంగాణ చీఫ్ సెక్రటరీ రాజీవ్ శర్మ 2016 జూన్‌లో కేంద్ర హెూంశాఖ కార్యదర్శి రాజీవ్ మెహ్రిషికి లేఖ రాశారు. తెలంగాణ కొత్త రాష్ట్రంగా 2014 జూన్ 2 నుంచి ఆవిర్భవించింది. తెలంగాణలో అసెంబ్లీ సీట్లు 119 నుంచి 153 కి పెంచేందుకు వీలుందని ఈ విషయాన్ని వీలైనంత త్వరగా ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకురావాలని రాజీవ్ శర్మ కేంద్ర హెూం మంత్రిత్వశాఖను అభ్యర్థించారు. రెండు రాష్ట్రాల విభజన సమయంలో తెలంగాణ లోని ఖమ్మం జిల్లాకు చెందిన కొన్ని మండలాలు పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌కు తరలిపోయిన ప్రభావంపై తెలంగాణ మాజీ ఎన్నికల చీఫ్ కమిషనర్ రజత్ కుమార్ కూడా మాట్లాడారు. తరలిపోయిన వాటిలో మూడు నియోజకవర్గాలు షెడ్యూల్డ్ తెగలకు రిజర్వు అయినట్టు చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అసెంబ్లీ సీట్లు తిరిగి సర్దుబాటు చేయాల్సిందిగా కోరుతూ ప్రొఫెసర్ కె. పురుషోత్తంరెడ్డి సుప్రీం కోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. జమ్ముకశ్మీర్‌లో జరిగిన ప్రక్రియను ఈ సందర్భంగా ఉదహరించారు. దీనిపై గత వారం సుప్రీం కోర్టు తీర్పువెలువరించింది. 2026 నుంచి ప్రారంభం అవుతాయని భావిస్తున్న జనాభా లెక్కలు పూర్తయి నోటిఫికేషన్ వెలువడిన వరకు నియోజకవర్గాల పునర్విభజన సంగతే ప్రస్తావించవద్దని తీర్పులో స్పష్టం చేసింది. ఇందులో ఉపశమనం కల్పించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమవుతుందని పేర్కొంటూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. రాష్ట్రాల్లోని అసెంబ్లీ నియోజకవర్గాల రూపకల్పనకు సంబంధించిన ఆర్టికల్ 170 కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తించదని పేర్కొంది.

# ఇంటింటికి సంజయన్న రాఖీ..

**పోస్టర్ విడుదల చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్..**

**రాఖీ పంపిణీ కార్యక్రమం చేపట్టిన ముత్యాల జగన్ రెడ్డిని అభినందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**రాఖీలతో పాటు మహాశక్తి ఆలయంలో అమ్మవార్ల సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన పసుపు కుంకుమ అందజేత**

**అనుబంధాలకు ప్రతీక రక్షా బంధన్**





**మానకొండూర్** నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి ఆధ్వర్యంలో గన్నేరువరం మండలం లోని ప్రతీ గ్రామంలో ఇంటింటికి రాఖీ అందించే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతులమీదుగా కరీంనగర్ లో శనివారం పోస్టర్ విడుదల చేసారు.అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక గా నిలుస్తున్న రాఖీ పండగ ప్రాముఖ్యత ను పెంచడమే లక్ష్యం గా రాఖీ లతో పాటు మహాశక్తి దేవాలయంలో అమ్మవార్ల సన్నిధి లో ప్రత్యేక పూజలు చేసిన పసుపు, కుంకుమ పంపిణీ చేస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు జగన్ రెడ్డి తెలిపారు.మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేవిధంగా,సమాజంలో అనుబంధాలను మర్చిపోతున్న తరుణంలో ఇటువంటి కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని కేంద్ర మంత్రి కొనియాడారు. అనుబంధాలను గుర్తుచేసుకునే విధంగా ఈ రాఖీ పంపిణీ కార్యక్రమాన్ని గత మూడేళ్లుగా నిర్వహిస్తున్నట్లు జగన్ రెడ్డి తెలిపారు. కలకాలం నిలిచిపోయే అనుబంధాన్ని మర్చిపోలేని రాఖీ పండగ రోజు రాఖీ లను మండల ప్రజలందరికి అందించే కార్యక్రమాన్ని చేపట్టిన ముత్యాల జగన్ రెడ్డి ని కేంద్రమంత్రి బండి సంజయ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పుప్పాల రఘు, సొల్లు అజయ్ వర్మ, వరాల జ్యోతి,బండారి గాయత్రి, మాసం గణేష్, తాడూరి కిరణ్ రెడ్డి, బామండ్ల రాజు, మునిగంటి సత్తయ్య, పుల్లెల రాము తదితరులు పాల్గొన్నారు.

# బ్లూమింగ్ కళాశాలలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు



**కొత్తపల్లి, కరీంనగర్, ఆగస్టు 02:-** సమాజంలో అణిచివేయ బడుతున్న, అభాగ్యులైన మహిళలకు అండగా నిలవడం కోసం, మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని షీ టీం ఇన్చార్జ్ మహిళా స్టేషన్ సిఐ శ్రీలత అన్నారు. నగరంలోని సీతారాంపూర్ బ్లూమింగ్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మహిళల భద్రత అనే అంశంపై కరీంనగర్ సిటీ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు జరిగింది. కళాశాల కరస్పాండెంట్ ఎం.ఏ ఖుద్దూస్ పర్యవేక్షణలో జరిగిన ఈకార్యక్రమంలో మహిళా సిఐ శ్రీలత మాట్లాడుతూ తెలిసి తెలియని వయసులో జరిగే సంఘటనలు మహిళల భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారుతాయన్నారు. టీనేజ్ వయసులో వేసే ప్రతి అడుగు జాగ్రత్తగా ఉండాలన్నారు. బాలికలు తల్లిదండ్రుల కలలను సాకారం చేసే దిశగా ఉన్నత శిఖరాలను అధిరోహించే అంశంలో చదువుపై దృష్టి సారించి కళాశాల పేరు ఉన్నతమైన స్థానానికి తీసుకువెళ్లే దిశగా కృషి చేయాలన్నారు. కష్టపడి కాకుండా చదువును ఇష్టపడి చదవాలని, సోషల్ మీడియా వాడకం పట్ల, రాంగ్ కాల్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనుమానిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా మెదలాలి సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు షీటీమ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నాం

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి**







**పెనుగొండ:** సోమందే పల్లి/ పెనుకొండ . ఎన్నికల ఆర్థిక ఇబ్బందులున్నా, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీనీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ .సవిత స్పష్టంచేశారు. సోమందేపల్లిలో ఎంపీడీవో మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్పౌజ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి, సంక్షేమ పథకాలను కేవలం ఏడాది కాలంలోనే సీఎం చంద్రబాబునాయుడు చేపట్టారన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేశామన్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి, కార్మికులకు, పేదలకు అండగా నిలిచామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మందికి పైగా వితంతువులకు స్పౌజ్ పెన్షన్లు అందజేశామన్నారు. 63.71 లక్షల మందికి 28 రకాల పెన్షన్లకు రూ.2,750.96 కోట్లు అందజేస్తున్నామన్నారు.చేనేతల ఆర్థిక వృద్ధికి ఈ నెల ఏడో తేదీ నుంచి ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నామన్నారు.మగ్గం ఉన్న వారికి 200 యూనిట్లు, మర మగ్గం ఉన్న వారికి 500 యూనిట్లు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఇలా ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, ఎన్నికల హామీలను నెరవేరుస్తు న్నామన్నారు. సోమందేపల్లిలో అబివృద్ధికి పెద్దపీటసోమందేపల్లి మండలంలో అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. మండలంలో 130 మందికి స్పౌజ్ పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 6,446 రైతన్నలకు మొదటి విడతగా రూ.7 వేలు చొప్పున రూ.4.32 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు.సాంకేతిక సమస్యల కారణంగా కొందరి రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు పంపిణీ సమస్యలు తలెత్తాయని, వారి ఖాతాల్లోనూ త్వరలోనే నిధుల జమ చేస్తామని వెల్లడించారు. మండలంలో ఉన్న చేనేతలకు కొత్తగా 65 వర్క్ షెడ్లు మంజూరయ్యాయని,మరో 271 మందికి పనిముట్లు ఇవ్వబోతున్నామని తెలిపారు.తాగునీటి పరిష్కారానికి సోమందేపల్లి మండలంలో తొమ్మిది ఆర్వో ట్యాంకులు నిర్మిస్తున్నామన్నారు.ఏడాదిలో సోమందేపల్లి మండలంలో రూ.5.70 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించా మన్నారు.సోమందేపల్లి టౌన్‌లో రూ.4.37 కోట్ల ఉపాధి హామీ నిధులతో రోడ్లు నిర్మించామ న్నారు. మండలంలో రూ.16.50 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశామన్నారు. సోమందేపల్లి నుంచి అడ్డాకుల పల్లెకు రోడ్డు మంజూరైందని, త్వరలో నిర్మించబోతున్నామని వెల్లడించారు. బీసీ బాలికల హాస్టల్ మంజూరైందని, వీలైనంత వేగంగా హాస్టల్ కు వసతి సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సవిత ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం !

**(03 ఆగస్టు "జాతీయ స్నేహ దినోత్సవం" సందర్భంగా)**

స్నేహం అంటే ఓ త్యాగం, ఆపదలో అభయ హస్తం, కష్టాల్లో ఓ శీతల నేస్తం, ఆపదలో సాంత్వన నీడను చేకూర్చే మహా వృక్షం. ప్రాణ స్నేహితులకు ప్రత్యామ్నాయం ఉండదు. స్నేహం చేయని మనిషి ఉండదు. స్నేహితులు లేని తనువు ఉండదు. ప్రతి వ్యక్తి జీవితంలో స్నేహానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. స్నేహితుల హస్తాలు నిస్వార్థ నేస్తాలు. బంధువులతో లేని ఓ అపురూపమైన అనుబంధం స్నేహితులతో ఉంటుంది. కొన్ని సమయాల్లో కుటుంబ సభ్యులతో పంచుకోలేని విషయాలను సహితం స్నేహితులతో పంచుకుంటాం. మనకు స్నేహితులు అనేకులు ఉండవచ్చు కాని ప్రాణ మిత్రులు కొద్ది మంది మాత్రమే ఉంటారు. ప్రాణ స్నేహితులతో మనం అన్ని విషయాలను దాపరికం లేకుండా పంచుకుంటాం. మనసుకు ప్రశాంతత, శరీరానికి ఉపశమనం కలిగిస్తుంది స్నేహ హస్తం. సహానుభూతికి ఓ చక్కని ఉదాహరణ స్నేహం. పరస్పర గౌరవానికి, త్యాగానికి చిరునామా ఫ్రెండ్‌షిప్. సన్నిహిత మిత్రుడు అంటే ఓ మహా నమ్మకం. స్నేహానికి వయోభేదం లేదు. చంటి వాడి నుంచి పండు ముసలి వరకు అందరికీ స్నేహితులు ఉంటారు, వద్దన్నా ఆనందాలను వడ్డిస్తూ ఉంటారు.

**జాతీయ స్నేహ దినోత్సవం-2025 :**

స్నేహం విలువను తెలుసుకోవడం, మంచి స్నేహితులతో సంబంధాలు కొనసాగించడం, అపార్థాలను నివృత్తి చేసుకొని స్నేహాన్ని కొనసాగించడం, బేధాభిప్రాయాలను దూరం చేసుకోవడం, పౌర సమాజంలో శాంతి పందిరి వేయడానికి అనుకూలమైన అనువైన సందర్భంగా ప్రతి ఏట ఆగస్టు మాసంలోని మొదటి ఆదివారం రోజున "జాతీయ స్నేహ దినోత్సవం (నేషనల్ ఫ్రెండ్‌షిప్ డే)" పాటించడం కొనసాగుతున్నది. 2025 జాతీయ స్నేహ దినం వేదికగా స్నేహ మార్గం ద్వారా శాంతి, సంఘీభావం, సంస్కృతుల మధ్య అవగాహనలను పెంపొందించే ప్రయత్నాలు నిర్వహించాలి. వివిధ దేశాలు, జాతులు, మతాలు, కులాలు, అసమానతలను మరిచి అందరం స్నేహ బంధంతో ఏకం కావడమే లక్ష్యంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటాం. స్నేహ బంధం పరమ పవిత్రమైనది. నిజమైన స్నేహితుల మధ్య విడదీయరాని ప్రేమ అనే అభేద్య బంధం పెనవేసుకొని ఉంటుంది. మంచి స్నేహితులు కొన్ని విషయాల్లో విభేదించినా, సదా ఒక్కటిగానే ఉంటారు.

**స్నేహితులతో కొత్త ప్రపంచం పరిచయం :**

చిన్ననాడే స్నేహం అనే బంధం మొలకెత్తుతుంది. అమ్మనాన్న తర్వాత మన సంక్షేమాన్ని, శ్రేయస్సును నిస్వార్థంగా తలుస్తూ మన వెంట నడిచే వ్యక్తులు మన ప్రాణ మిత్రులు మాత్రమే. బడికి వెళ్లడంతో మనకు నూతన స్నేహితులు పుడతారు. వారితోనే మన దినచర్య ముడిపడి ఉంటుంది. చదవడం, ఆడడం, పాడడం, మాట్లాడుకోవడం, సరదాగా తిరగడం లాంటివి మన ప్రాణ స్నేహితులతోనే ముడిపడి ఉంటాయి. ఒకే కంచంలో తిని ఒకే మంచంలో పడుకునే స్థాయికి స్నేహం ఎదుగుతుంది. తరగతులు పెరిగిన కొద్దీ తరగతులు మారుతూ, కొత్త మిత్రులు వచ్చి చేరతారు. పాత మిత్రుల స్నేహం కొనసాగుతూనే ఉంటుంది. స్నేహితులు పెరిగిన కొద్దీ బయటి ప్రపంచం కొత్తగా కనిపిస్తుంది. అందరి సంస్కృతీ వారసత్వాలు అర్థం అవుతాయి. మన జీవితానికి లక్ష్యాలను కూడా మిత్రులు నిర్ణయించుకునే స్థాయి కూడా వస్తుంది.అంతర్జాతీయ స్నేహ దినం వేదికగా పాత మిత్రులను కలవడం, కొత్త మిత్రులతో సరదాగా గడపడం, ఆపాత మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం, ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ పంచుకోవడం, తమ తమ అనుభవాలను పంచుకోవడం, స్నేహితుల కష్టాలను తెలుసుకొని సహాయం చేయడం, సామాజిక మాధ్యమాల్లో స్నేహ బంధాల విలువను వివరించడం, పాత స్నేహితులతో ఉన్న ఫోటోలను పంచుకోవడం, హాపీ ఫ్రెండ్‌షిప్ డే శుభాకాంక్షలు చెప్పుకోవడం లాంటి కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# బీజేపీలో వ్యక్తిగత నిర్ణయాలుండవ్

**సొంత నిర్ణయాలను నాయకత్వంపై రుద్దబోం**

**పదవుల కోసం ఏనాడూ పాకులాడబోం**

**పార్టీ ఆదేశాలను శిరసావహిస్తాం**

**దయచేసి పత్రికల్లో తప్పుడు వార్తలు రాయొద్దని కోరుతున్నా**

**కాంగ్రెస్, బీఆర్ఎస్ మాదిరిగా బీజేపీని చూడొద్దని మీడియాను విజప్తి చేస్తున్నా**

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వివరణ**






**కరీంనగర్:** భారతీయ జనతా పార్టీలో వ్యక్తిగత నిర్ణయాలు ఉండబోవని, ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలనేది పార్టీ నాయకత్వమే నిర్ణయి స్తుందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. "మాకు ఈ పదవి కావాలి ఆ పదవి కావాలంటూ సొంత నిర్ణయాలను ఎన్నడూ పార్టీ నాయకత్వంపై రుద్దబోం.ఎందుకంటే బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ. నాయకత్వం ఏది చెబితే అది శిరసావహించి పనిచేస్తాం. పార్టీ నాయకత్వం తీసుకునే నిర్ణయాలను అమలు చేయడమే కార్యకర్తలుగా, నాయకులుగా మా బాధ్యత"అని పేర్కొన్నారు. ఈరోజు కరీంనగర్ జిల్లా చొప్పదండిలో కిసాన్ సమ్మాన్ నిధి, సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై వెళుతుండగా ఓ పత్రికలో తనను మంత్రి పదవి నుండి విముక్తి చేయాలంటూ వస్తున్న వార్తలపై మీడియా అడిగిన ప్రశ్నకు పైవిధంగా బదులిచ్చారు. ఈ సందర్భంగటా సంజయ్ ఏమన్నారంటే... భారతీయ జనతా పార్టీలో వ్యక్తిగత నిర్ణయాలు ఉండవు. ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలనేది పార్టీ నాయకత్వం ఆలోచిస్తుంది. పదవుల కోసం మేం ఎన్నడూ పాకులాడబోం. అంతేగానీ పార్టీ వద్దకు పోయి మాకు ఈ పదవి కావాలి? ఆ పదవి కావాలని సొంత నిర్ణయాలను పార్టీ నాయకత్వంపై రుద్దబోం. ఎందుకంటే బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ. పార్టీ ఆదేశాలను శిరసా వహిస్తాం. ఏది చెబితే అది చేస్తాం. దయచేసి ఇలాంటి తప్పుడు వార్తలు రాయొద్దని కోరుతున్నా. కాంగ్రెస్, బీఆర్ఎస్ ను చూసి బీజేపీ కూడా అట్లనే అని భావిస్తున్నారమో...అట్లా కాదు.బీజేపీలో సమష్టి నిర్ణయాలుంటాయి. వాటిని అమలు చేసే బాధ్యత కార్యకర్తలుగా మాపై ఉంటుంది. కమిట్ మెంట్ కలిగిన నాయకుడిగా భావిస్తాం.

# జవాన్, కిసాన్ కే బిజెపి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత...

**పీఎం కిసాన్ నిధుల విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన శంకరపట్నం బిజెపి నేతలు...**





**కరీంనగర్:** దేశానికి రక్షణగా ఉండే జవాన్ కు దేశానికి అన్నం పెట్టే కిసాన్ కి బిజెపి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ అన్నారు. శనివారం 20 వ విడత పీఎం కిసాన్ నిధులు విడుదల చేసి రైతుల ఖాతాలలో జమ చేసినందున వారణాసి నుండి భారత ప్రధాని నరేంద్ర మోడీ రైతులను ఉద్దేశించి ప్రసంగించగా కేశవపట్నంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన విడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ అభివృద్ధికి, రైతుల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం పాటుపడుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం పీఎం కిసాన్ నిధుల విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రైతులకు బిజెపి నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఓ వెంకటేష్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, నాయకులు దాసారపు నరేందర్, కొయ్యడ అశోక్, రాసమల్ల శ్రీనివాస్, కనకం సాగర్, మందాడి జగ్గారెడ్డి, బిజిలి సారయ్య, పడాల వెంకటలక్ష్మి, గూళ్ళ రాజు, బొజ్జ సాయి ప్రకాష్, రమణ రెడ్డిలతో పాటు ఏఇఓలు, వివిధ గ్రామాల రైతులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# వార్డులకు నోడల్ అధికారుల నియామకం

**52 వార్డులకు 15 మంది పర్యవేక్షక అధికారులు**

**ప్రతిరోజూ వార్డులను సందర్శించి నివేదికలు ఇవ్వాలని ఆదేశం**

**ఉత్తర్వులు జారీ చేసిన కమిషనర్ పి.విశ్వనాథ్**

**కర్నూలు :** నగరంలో పరిపాలన సౌలభ్యంలో భాగంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, అభివృద్ధి పనులు, ఆక్రమణలు తొలగింపు, సి %డ% డి వేస్ట్ మేనేజ్మెంట్, తదితర పనులు, కార్యక్రమాల పర్యవేక్షణకు నగరపాలక కమిషనర్ ప్రత్యేక అధికారులను నియమించారు. ఒక్కొక్క అధికారికి కొన్ని వార్డులు కేటాయించి,వాటికి నోడల్ అధికారిగా వ్యవహరిం చాల ని ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతిరోజు ఉదయం 7:30 నుండి 9 గంటల వరకు శానిటేషన్, ప్లానింగ్, అమినిటీస్ కార్యదర్శులతో కలిసి కేటాయించిన వార్డులను సందర్శించాలని, సాయంత్రం 5 లోపు ఆయా వార్డుల్లో అభివృద్ధి పనుల పురోగతి, కార్యక్రమాల అమలు స్థితిగతులను నివేదికలు సమర్పించాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

నోడల్ అధికారి – వార్డులు

1. కె.ఎం.డి.జునైద్ (రెవెన్యూ అధికారి) – 1, 2, 3, 52
2. జి.మనోహర్ రెడ్డి (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) – 4, 5, 6, 7
3. యస్.అంజాద్ బాష (టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్) –17, 18
4. డి.క్రిష్ణలత (డిఈఈ) – 8, 9, 10, 11
5. కె.జనార్ధన్ (ఏఈ) – 12, 13, 46, 47
6. జి.గిరిరాజు (డిఈఈ) – 14, 15, 16
7. టి.వెంకటేశ్వర్లు (సీనియర్ ఎంటమోలాజిస్ట్) – 42, 43, 44, 45
8. సి.వి.ఆర్. వైష్ణవి (ఏఈ) – 48, 49, 50, 51
9. గంగాధర్ (డిఈఈ) – 22, 23, 24, 25
10. సి.నరేష్ కుమార్ (డిఈఈ) – 19, 20, 21




11. ఇ.ప్రవీణ్ కుమార్ రెడ్డి (ఏఈ) – 26, 27 29, 30, 31
12. డాక్టర్ బి.మల్లన్న (వెటర్నరీ సర్జన్) – 28, 32
13. ఆర్.భాను ప్రతాప్ (ఏఈ) – 33, 34, 35
14. కె.విజయలక్ష్మి (హార్టికల్చర్ ఏడి) – 36, 37 41
15. టి.అబ్దుల్‌వాజిద్ (ఇంచార్జీ రెవెన్యూ అధికారి)–38,39, 40

# పుట్లూరు మండలం తక్కళ్ళ పల్లి లో అవగాహన లేని యానిమేటర్

**అనంతపురం** :పుట్లూరు మండల పరిధిలోని తక్కళ్లపల్లి గ్రామంలో డ్వాక్రా సంఘాలకు సంబంధించిన యానిమేటర్ గ్రూప్ సభ్యులను తప్పుదారి పట్టిస్తున్నారు,వివరాలోకి వెళితే శ్రీ మంజునాథ గ్రూప్ లో ఉన్నటువంటి లీడర్ నాగేంద్రమ్మ తక్కళ్లపల్లి గ్రామనికి సంబంధించిన యాటిమేటర్ రామలక్షుమ్మ ను ఉన్నతి లోన్ కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.తర్వాత ఆ గ్రూప్ లీడర్ నాగేంద్రమ్మ, తో కలిసి ఆనిమేటర్ వద్దకు వెళ్లారు.ఈ సంఘానికి సంబంధించిన సభ్యరాలు పుష్ప లోన్ కోసం దాదాపు రెండు నెలలు గడుస్తున్నా తిరిగుతుందని ఏ ఒక్కరోజు కూడా యానిమేటర్ పట్టించుకోపోగ మీకు ఉన్నతి లోన్ రాదు అని చెప్పడం జరిగింది.గత నెల చివరి వారంలో పాడి పశువుల కు ఉన్నతి లోన్ వర్తిస్తుందని యానిమేటర్ చెప్పారు.ఇదే విషయం మండల కో ఆర్డినేటర్ లక్ష్మినారాయణ ఇదే విషయం తెలియజేయగా పాడి పశువులకు సంబంధించిన ఉన్నతి లోన్ వర్తించదని తెలియజేశారు.ఈ విధంగా గ్రూప్ లీడర్లను గ్రూప్ సభ్యులను తప్పు దారి పట్టిస్తున్న వంటి యాటిమేటర్ రామలక్ష్మి పై గ్రూప్ సభ్యులకు కనీస అవగాహన కల్పించకపోగ ఈ విధంగా వ్యవహరిస్తున్న యానిమేటర్ పై తగిన చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట రామిరెడ్డి ని విన్నవించుకుంటున్నాము



## లింగపాలెం సచివాలయంలో స్పౌజ్ పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్



**ఏలూరు జిల్లా** :చింతలపూడి నియోజకవర్గం లింగపాలెం మండలంలో ఎన్ టి ఆర్ భరోసా నూతన స్పౌజ్ పెన్షన్లను లబ్ధిదారులకు అందజేసిన చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా కొత్తపెన్షన్ల లు లబ్ధిదారులకు అందించడం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ మోరంపూడి మల్లికార్జునరావు చెన్ను శ్రీనివాస్ యాదవ్ అసలేటి అజయ్.తాతిన రాధాకృష్ణ. మండల నాయకులు కార్యకర్తలు కార్యదర్శి ఎం సుగుణ రాజు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చింతలపూడి పట్టణంలో రోడ్లు సెంట్రల్ లైటింగ్ శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్న చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్కు ధన్యవాదాలు



**ఏలూరు జిల్లా :**

ప్రయాణికుల సౌలభ్యం కొరకు రోడ్లకు మైనర్ రిపేర్లు కోతులు పూడ్చటం నగర పంచాయతీకి సెంట్రల్ లైటింగ్ వైభవానికి శాశ్వత పరిష్కారం చేస్తున్న మరీ ముఖ్యంగా పట్టణ ప్రజలు ప్రయాణికుల సౌకర్యార్థం మినీ బస్టాండ్ వద్ద సులబ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు దైవిని చురుకుగా పనులు చేపించుచున్నందుకు గౌరవ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ కి హార్దిక ధన్యవాదాలు. జే ఐ హెచ్ పట్టణ అధ్యక్షులు చింతలపూడి.ఎండి అక్బర్ అలీ.

## చిన్న మునకన గడ్డలో కూలిన పాఠశాల భవనం




**అల్లూరి జిల్లా :** అడ్డతీగల లోని చిన్న మునగనగడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం శుక్రవారం కుప్పకూలిపోయింది. గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు శిథిలా వ్యవస్థలో ఉన్న భవనం కూలి పోయిందని స్థానికులు తెలిపారు. కొన్నేళ్లుగా ఈ భవనం పక్కనే తాటాకు పాక వేసుకుని తరగతులు నిర్వహిస్తున్నానన్నారు. కొత్త భవనం నిర్మించాలని ప్రభుత్వ అధికారులకు తెలియజేస్తూ వెంటనే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అడ్డతీగల: OTP చెప్పి మోసపోకండి



**అల్లూరి జిల్లా :** అడ్డతీగల మండలం వంగలమడుగులో పోలీసులు గురువారం అవగాహన కల్పించారు. రైతులకు డ్వాక్రా మహిళలకు వివిధ పథకాల ద్వారా మహిళలకు వివిధ పథకాల ద్వారా డబ్బులు బ్యాంక్ అకౌంట్ లో జమ అవుతున్నందున అందరూ అప్రమత్తంగా . తెలియని వారు ఫోన్ చేసి ఓటిపి ఇతర విషయాలు అడిగితే చెప్పవద్దని ఎస్సై
పార్థసారథి సూచించారు. తెలియని లింక్స్ క్లిక్ చేయొద్దు అన్నారు.

## 1,44,222 మంది రైతులకు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్



**అల్లూరి జిల్లా :** అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ 2025 –26 మొదటి విడతలో అల్లూరి జిల్లాలో1,44,222 మంది రైతులు లబ్ధి పొందనున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి రూ, 7 వేలు చొప్పున రూ,101 కోటి 84 లక్షలు రైతుల అకౌంట్లోకి నేరుగా జ మకానుంది. శనివారం పాడేరు ఐ టి డి ఏ లో సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ– పిఎం కిసాన్ కార్యక్రమం నిర్వహించారు. రైతుల వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## చింతలపూడి అంగనవాడి కేంద్రం నందు జిల్లా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**ఏలూరు జిల్లా :**జిల్లా ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐ సి డి ఎస్ ప్రాజెక్టులోని ఏలూరు మండలం వైయస్ ఆర్ కాలనీలో అంగన్వాడి కేంద్రం నందు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి పద్మావతి మాట్లాడుతూ తల్లిపాల విశిష్టత గురించి తల్లులకు వివరించారు. బిడ్డకు తల్లిపాలు ఏ విధంగా ఉపయోగపడతాయో తెలియజేశారు తల్లిపాలు బిడ్డ యొక్క హక్కు అని బిడ్డకు అదే తొలిటీకా అని తెలియజేశారు. తల్లి చిన్న పిల్లలకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి కలిగే ప్రయోజనాల గురించి అలాగే తల్లిపాలు బిడ్డ త్రాగడం వలన కలిగే లాభాల గురించి తల్లులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ టి.జోషి, మహిళా సంరక్షణ కార్యదర్శి అపర్ణ, ఏ ఎన్ డి దివ్య, టిడిపి నాయకులు దావూద్, అంగన్వాడి వర్కర్లు, ఆశా వర్కర్లు మరియు తల్లులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ చింతలముని,నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలు నేటి నుచ్చి ప్రారంభం

**3వ తేదీ ఈరోజు నుండి ప్రారంభం**
**ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి**
**ఆలయ ధర్మకర్త పార్వతి**
**స్వాములు వారి ఆలయం**
**చింతల ముని నల్లారెడ్డి స్వాములు**







**ఆస్పరి** :ఆస్పరి:మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో కొలిచే వారికి కొంగుబంగార%శీ%గా వెలిసిన శ్రీశ్రీ చింతల ముని,నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలు ఈనెల 3నుండి 5వ తేదీ శుక్రవారం వరకు అంగరంగా వైభోగంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పి.పార్వతి,సర్పంచు శంకరమ్మ,ఎంపీటీసీ నరసప్ప,గ్రామ పెద్దలు సీతారామరెడ్డి, వెంకన్నలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రావణమాసంలో శ్రీ చింతలముని,నల్లారెడ్డి స్వాములు గురువు శిశువులు బంధానికి ప్రత్యేకంగా ఈ దశమి ఉత్సవాలు జరుగుతాయిన్నారు.దశమి ఉత్సవాలు సందర్భంగా శ్రీ చింతలముని,నల్లారెడ్డి స్వాముల ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. దశమి ఉత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి.3వ తేదీ ఆదివారం శ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వాముల ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.గురువు శిష్యులైన శ్రీ చింతలముని నల్లారెడ్డి స్వాములను ప్రత్యేక పూల మాలలతో అలంకరించి రాత్రి ఆలయ ధర్మకర్త పార్వతి ఇంటి నుండి స్వామివారి ఆభరణాలను మేళతాళాలతో భజన భజంత్రీలతో ఆలయానికి తీసుకువచ్చి చింతలముని అశ్వాన్ని ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరిస్తారు.4 వ తేదీ సోమవారం తెల్లవారుజామున కుంకుమార్చన,పంచామృతాభిషేకం,ఆకుపూజ వంటి ప్రత్యేక పూజలు ఆలయ పురోహితులు నిర్వహిస్తారు. శ్రీ చింతల మునిస్వామి ఆలయం నుండి స్వామివారి అశ్వ వాహనాన్ని పల్లకిని గ్రామ పూర్వవీదల గుండా ఊరేగిస్తూ నల్లారెడ్డి స్వామి వారి ఆలయానికి చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం తిరుగు ఊరేగింపులో స్వామివారి అశ్వానికి భక్తులు పండ్లు మిఠాయిలు తినిపిస్తారు.అశ్వం పండ్లు, మిఠాయిలు తింటే భక్తులు కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం 5వ తేదీ మంగళవారం శ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వాముల ఆలయంలో స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.చివరి రోజు ప్రతి ఏడాది లాగానే రాక్షసులకు పశు వుల బలిదానం సమర్పిస్తారు.మూడు రోజులు పాటు జరిగే దశమి ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా అన్నదానం నీటి సౌకర్యం కల్పిస్తారు.గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆస్పరి సిఐ మస్తాన్ వలి బందోబస్తు ఏర్పాటు చేశారు.
స్వామి వారి జీవిత చరిత్ర:మహబూబ్ నగర్ జిల్లా గద్వాల తాలూకా ముని చక్రవర్తి పల్లెలో మాల కేశవ దాస్ తోట లక్ష్మీదేవి దంపతులకు సప్త ఋషుల వరప్రసాదముగా చింతల మునిస్వామి జన్మించారు.అక్కడ తిమ్మప్ప స్వామి గ్రామస్తులతో ప్రజలారా పడమర దిశలో చింత చెట్టు కింద జన్మించిన బాలుడుని తిమ్మప్ప రథోత్సవం పై పండబెట్టి రథోత్సవాన్ని నిర్వహించమని అక్కడ స్థల పురాణం చెబుతోంది ప్రజలు ఆయన చెప్పినట్లు చేశారు. ఋషుల ఆజ్ఞ మేరకు మునిస్వామి తన 12వ ఏట స్వగ్రామం మందకళ్ళు వదిలి ఆస్పరి మండల పరిధిలోని తంగారదోన మజార గ్రామమైన తురువగల్లు గ్రామంలో అచ్చమ్మ పెద్ద ఓబుల్ రెడ్డి ఇంట్లో దాదాపు 12 సంవత్సరాలు పశువుల కాపరిగా పనిచేశారు.ఆ దంపతులు మునిస్వామిని సాక్షాత్తు దైవ స్వరూపుడు అని గ్రహించారు. వారి కుమారుడు నల్లారెడ్డి మునిస్వామి వెంట వెళ్ళిపోయాడు ఇలా గురుశిష్యులు గోనెగండ్ల, కలపర్తి,దొడగొండ,తోగలగల్లు,ఆదోని, దొడ్డనగిరి, భక్తులకు మహిమలు చూపారు చివరికి తంగారదోన గ్రామంలో జీవ సమాధి అయ్యి భక్తుల నిరజనాలను అందుకుంటున్నారు. అప్పటినుండి ఈ గురు శిష్యుల దశమి ఉత్సవాలు ప్రతి ఏటా ఘనంగా జరుపుకుంటారు

## ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే అమిలినేని

**అనంతపురం** :నియోజకవర్గంలో 50,595 మంది రైతుల ఖాతాల్లోకి 35.42 కోట్ల రూపాయలురాష్ట్ర వ్యాప్తంగా 46.86 లక్షల మంది రైతులకు 3174.43 కోట్ల రూపాయలు జమఅన్నదాత సుఖీభవ.. పీఎమ్ కిసాన్ 2025–26 మొదటి విడత నగదు 7 వేల రూపాయలు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వంమన ప్రాంత జీవనాడి బీటీపీ అనుకున్న సమయంలో పూర్తి చేసి నీటిని అందిస్తాంమాటలు చెప్పే ప్రభుత్వం కాదు చెతులతో చేసి చూపిస్తున్న కూటమి ప్రభుత్వంమూడు రాజధానుల పేరుతో అభివృద్ధిని నాశనం చేశారుముఖ్యమంత్రి, ఉపముఖ్యంంత్రి, మంత్రి నారా లోకేష్ అడుగుజాడల్లో మనమందరం నడవాలని గత పాలకులు ఈ ప్రాంత ప్రజలను అభివృద్ధి చేయకుండా మోసం చేశారు.ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలను అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తామని కూటమి నాయకులు ఇచ్చిన మాట ప్రకారం కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు హామీలు అమలు చేయగా నేడు ఐదవ హామీ అయిన అన్నదాత సుఖీభవ.పీఎమ్ కిసాన్ అమలు చేసి నేడు నిధులను కేంద్ర ప్రభుత్వం వాటా 2 వేల రూపాయలతో కలిపి రాష్ట్రం వాటా 5వేలు మొత్తం 7 వేల రూపాయలను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46.86 లక్షల మంది రైతులకు ఏకంగా 3174.43 కోట్ల రూపాయలను జమ చేయగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 50,595 మంది రైతులకు 35.42కోట్ల రూపాయలు లబ్ధి పొందారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.నేడు ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభించి రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేయగా కళ్యాణదుర్గం నియోజకవర్గ రైతులతో కలసి ప్రజావేదిక వద్ద అట్టహాసంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు వ్యవసాయ శాఖ అధికారులు, టీడీపీ నాయకులు.ముందుగా ప్రజావేదికలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి, అక్కడే మన ప్రాంతంలో పండించిన దాన్యాలతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన కళ్యాణ్ చిత్రపటాలకు ధాన్యాభిషేకం నిర్వహించి అనంతరం రైతులకు విడుదల చేసిన 35.42 కోట్ల రూపాయలు మెగా చెక్ ను రైతులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అధికారులు, నాయకులతో కలసి అందజేశారు.అక్కడే రైతు సంక్షేమంలో మన మంచి ప్రభుత్వం అనే కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని ఎన్నికల ముందు చెప్పిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా నేడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కేంద్రం ఇస్తున్న పీఎమ్ కిసాన్ పథకం ద్వారా 2000 రూపాయలు ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 5000 కలిపి మొత్తం 7000 రూపాయలను రైతుల ఖాతాల్లోకి నేడు జమ చేసిందని మాటలు చెప్పే ప్రభుత్వం కాదని చేతల్లో చేసి చూపే ప్రభుత్వమని అన్నారు.రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ కేంద్ర ప్రభుత్వ సహకారంతో శరవేగంగా పనులు జరుగుతున్నాయని వచ్చే 2027 నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తారన్నారు
మన రాయలసీమకు అత్యంత ప్రాముఖ్యత కలిగిన హంద్రీనీవా పథకానికి ఈ ఏడాది ఏకంగా 3800 కోట్లు కేటాయించి కాలువ వెడల్పు చేసి, లైనింగ్ కూడా చేయడం జరిగిందని 10 పంపుల ద్వారా నీటిని సైతం మన జిల్లాకు తీసుకువచ్చారని, ఇప్పటికే జీడిపల్లి రిజర్వాయర్ నిండిందని, త్వరలోనే జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు, చెరువులు నింపి రైతులకు, ప్రజలకు తాగు సాగునీటి ఇబ్బంది లేకుండా చూస్తారన్నారు. కాబట్టి మనమందరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మద్దతుగా నిలవాలని కోరారు కళ్యాణదుర్గం పట్టణంలో 2009 నుంచి 2024 వరకు రోడ్డు వెడల్పు పనులు జరుగుతూనే ఉన్నాయని అప్పటి నాయకులు అభివృద్ధి చేయకుండా నానబెడుతూ ముందుకు సాగనీయలేదన్నారు మేము అధికారంలోకి వచ్చిన తరువాత రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాలు, భవనాల యజమానులను పిలిపించి మాట్లాడి ప్రజలకు ఇబ్బంది లేకుండా మురుగునీరు రోడ్లమీదకు రాకుండా పట్టణం బయటకు పంపేందుకు పాతబస్టాండ్ వద్ద బ్రిడ్జ్ కడుతున్నామని అన్నారు.మహిళా ప్రజాప్రతినిధి అని






చూడకుండా మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి అసభ్యంగా దూసిస్తే జగన్ రెడ్డి నెల్లూరుకు వచ్చి ఆయన్ను పరమార్శిస్తున్నాడు, గంజాయి బ్యాచ్, దొంగలు బ్యాచ్లను పరమార్శించేందుకు వెళ్తున్నాడు అంటే లిక్కర్ స్కామ్ లో ఎప్పుడు జైలుకు పోతానో అన్న భయం ఉందన్నారు.. వ్యవసాయ శాఖ మంత్రి ని మన నియోజకవర్గానికి తీసుకువచ్చి మన ప్రాంత రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలు సబ్సిడీ ద్వారా అందించేలా చూస్తామన్నారు అలాగే మన ప్రాంతంలో వ్యవసాయంలో పంటలకు మందు పిచికారి చేసేందుకు వీలుగా డ్రోన్లను వినియోగంలోకి తెచ్చుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం డ్రోన్లకు 80 శాతం వరకు సబ్సిడీ ఇస్తోందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు

## ఆలూరు దంపతులు లక్ష రూపాయల విరాళం

**కుమారుడు ఆలూరు విరాట్ పుట్టినరోజు సందర్భంగా**
**అనాథాశ్రమానికి దాతృత్వం**
**ప్రతి ఏడాది పుట్టినరోజున లక్ష రూపాయల విరాళం**





**గార్లదిన్నె :** వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నారై వింగ్ కో–ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి దంపతులు వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డి గార్ల కుమారుడు ఆలూరు విరాట్ పుట్టినరోజు సందర్భంగా నార్పల మండలం కురగానపల్లి గ్రామంలో ఉన్న "చెన్నకేశవ వృద్ధాశ్రమానికి" మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి గారు రూ.1,00,000/– (లక్ష రూపాయలు) విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ– "తమ కుమారుడు విరాట్ పదకొండు సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ ఏడాదిలోకి అడుగుపెడుతున్నాడు. గత ఏడాదిలాగ ఈ ఏడాది తమ కుమారికి పుట్టినరోజున చెన్నకేశవ వృదాశ్రమానికి లక్ష రూపాయల విరాళాన్ని అందించడం కొనసాగుతోంది" అని తెలిపారు.ఆశ్రమంలో నివసించే వృద్ధులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని ఆశ్రమ నిర్వాహకులను కోరారు. "మీ అందరి ఆశీస్సులు, దీవెనలు మా కుమారునిపై ఉండాలని కోరుకుంటున్నాం" అని పేర్కొన్నారు.

## తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కుటుంబ సభ్యులు



**పుట్టపర్తి :** ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వెంకన్న స్వామి ఆశీస్సులు పొందిన పల్లె. సింధూర రెడ్డి.దేశంలో .ఆర్థిక అభివృద్ధి లో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రజలు .ఆరోగ్యంతో.ఆనంద జీవితం పొందాలని వెంకన్న స్వామిని ప్రార్థించా. పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న పల్లె కుటుంబ సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పి వి కే కే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి,కుమార్తె వన్షూ, కుమారుడు వియన్ , ఎమ్మెల్యే నాన్న కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి ,అమ్మ సౌభాగ్యరాణి కుటుంబ సభ్యులు.

# ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఆగని మట్టి దోపిడీ రాయదుర్గం నియోజకవర్గం లో భారీ దోపిడీ :సిందనూరు నాగరాజు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి

**అనంతపురం :**అనంతపురం జిల్లా డి.హిరేహాళ్ మండలం, మదేనహళ్లి గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూమి నుండి వందల టిప్పర్లతో భారీ యంత్రాలతో పగలు రాత్రి తేడా లేకుండా కోట్లాది రూపాయల విలువైన గ్రావల్ మట్టిని, కొంతమంది రాజకీయ నాయకులతో కలిసి కర్ణాటకకు తరలిస్తున్న ప్రభుత్వ అధికారులు.కంచె చేను మేసినట్టుగా సాక్షాత్తూ ప్రభుత్వ అధికారులే అక్రమ వ్యాపారాలకు పూను కుంటే ప్రభుత్వ భూములను కాపాడేది ఎవరు? రాజ్యాంగాన్ని అమలు పరిచేది ఇంకెవరు? జీతం సరిపోలేదాగీతం తక్కువగా ఉందా జీతం గీతం రెండూ కాకుండా ఇంకా మూడవ అదనపు ఆదాయం కావలసిందేనా? జిల్లాస్థాయి అధికారులకు ఈ విషయం తెలుసో తెలియదో లేక వారి ప్రోద్బలంతోనే ఇవన్నీ జరుగుతున్నాయా అనే విషయం ఆ భగవంతునికే ఎరుక. ప్రతినిత్యం నీతి గురించి



నిజాయితీ గురించి పారదర్శకత గురించి పుంఖానుపుంఖాలుగా నీతి వాక్యాలు ప్రబోధించే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యావరణం గురించి పాఠాలు నేర్పించే ఉపముఖ్యమంత్రి సుపరిపాలనలో మొదటి అడుగు అంటూ త్వరలో ముఖ్యమంత్రి కావాలని కలలు కంటున్న నారా లోకేష్ క్రింది స్థాయిలో ఏమి జరుగుతుందో తెలియదా లేక అన్నీ తెలిసీ లేదా మీ అనుమతులతోనే ఇవన్నీ జరుగుతున్నాయా లేదా వచ్చిన సంపాదనను మీ వరకూ ఏమైనా పంపిస్తున్నారా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభమైన ఫోర్త్ స్టేట్ మీడియా సోదరులు ఒకసారి అనంతపురం జిల్లా, డి.హిరేహాళ్ మండలం, మదేనహళ్లి గ్రామ చుట్టుపక్కల ఏమి జరుగుతుందో ఒక్కసారి అటువైపు తలెత్తి అయినా చూడాలని మనవి చేసుకుంటున్నాము.

# రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయండి పోస్టర్లు విడుదల చేసిన పీ.డీ.ఎస్.యూ విద్యార్థి సంఘం

**అనంతపురం :**ఆగస్టు 4,5,6 తేదీలలో నంద్యాల నగరంలో జరుగు పీ డీ ఎస్ యూ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ పిలుపునిచ్చారు ఈరోజు స్థానిక కణేకల్ డివిజన్ పీడీ ఎస్ యూ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్లను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేకంగా విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం కోసం నంద్యాల నగరంలో జెకె ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర క్లాసులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రాష్ట్ర క్లాసులకు రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి ప్రతి నిధులు హాజరైతున్నారని అన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తూ విద్యా వ్యవస్థని ప్రైవేటీకరణ, కాసాయికరణ చేయడానికి



సిద్ధమైందని అన్నారు. విదేశీ విశ్వవిద్యాలయంలను దేశంలోకి ఆహ్వానిస్తూ యూనివర్సిటీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రాథమిక పాఠశాలలను మూసివేసే జీవో 19,20 లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. యువగలం పాదయాత్రలో విద్యారంగానికి ఇచ్చినటువంటి హామీలు నారా లోకేష్ గారు తక్షణమే అమలు చేయాలని అన్నారు. పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ దూరం చేసే జీవో నెంబర్ 77ను ఎప్పుడు రద్దు చేస్తావో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ధరలు అనుగుణంగా మేస్ కాస్మెటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నంద్యాల నగరంలో జరుగు రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులు జయప్రదం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ కణేకల్ మండలం అధ్యక్షులు మహీంద్రా, నాయకులు హరి కృష్ణ, సురేష్, మహీంద్రా, పవన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు,

# ఒక రైతు బిడ్డగా సీఎం చంద్రబాబు రైతాంగాన్ని ఆదుకుంటున్నారు

**రాప్తాడుకు నీరు ఇచ్చి సస్యశ్యామలం చేసిన దేవుడు చంద్రబాబు పరిటాల సునీత**

**అనంతపురం :** అన్నదాత సుఖీభవ కార్యక్రమం లో ఎమ్మెల్యే పరిటాల సునీత52వేల రైతుకుటుంబాలకు, 36కోట్లు సాయంకార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, ఇతర అధికారులుపేరూరు జలాశయంకు నీరందించడమే లక్ష్యమన్న సునీత అన్నారు ఒక రైతు బిడ్డగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకుంటున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గం, కనగానపల్లి మండలకేంద్రంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 2025-2026 కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎన్.చేతన్, ధర్మవరం ఆర్డీఓ మహేష్, ఇతర రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు రాప్తాడు నియోజకవర్గంలోని 6మండలాలకు చెందిన 52వేల రైతుకుటుంబాలకు, 37కోట్లు మెగా చెక్కును ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తున్నారన్నారు. ఇందులో అత్యంత కీలకమైన అన్నదాత సుఖీభవ మొదటి విడత కింద రైతులకు 7వేల రూపాయలు అందించారన్నారు. రెండవ విడుత 7వేలు, 3వ విడుత 6వేలు రైతులకు అందుతుందన్నారు.ఇంకా కొంత మందికి ఈ పథకం రాకపోతే.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. కొన్ని సాంకేతిక కారణాలతో జరిగి ఉంటుందని దీనిని కూడా త్వరలో పరిష్కరిస్తామన్నారు.2014కు ముందు రాప్తాడు నియోజకవర్గం ఒక ఏడారిని తలపించే విధంగా ఉండేదన్నారు. ఇక్కడ నీరు లేక పంటలు పండక ఇతర రాష్ట్రాలకు వలసలు పోయేవారన్నారు.







కానీ హంద్రీనీవా నీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన దేవుడు చంద్రబాబు అన్నారు. కానీ హంద్రీనీవా ప్రాజెక్టు వలన రామగిరి ప్రాంతానికి పెద్దగా ఉపయోగం లేదని.అందుకే పేరూరు జలాశయానికి నీరందించేందుకు గత టీడీపీ ప్రభుత్వంలో 803కోట్ల అంచనాలతో, 565కోట్లకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, మాపై నమ్మకంతో 2016లో రైతులు భూములు ఇచ్చారన్నారు. కానీ నేటికీ చాలా మంది రైతులకు పరిహారం ఇవ్వలేదన్నారు. ఎన్నికల ముందు నేటి ధరల ప్రకారం పరిహారం ఇస్తామని చెప్పామని అది కూడా త్వరగా అమలయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈసారి మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకతీతంగా డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందజేస్తున్నట్టు చెప్పారు. డ్రిప్ సబ్సిడీతో ఒకసారి మంజూరైతే 7సంవత్సరాల వరకు మళ్లీ తీసుకునే అవకాశం ఉండదని.. ఆ పరిమితి 3లేక 4సంవత్స రాలకు తగ్గించాలని కోరారు. ఎన్ఆర్ఈజీఎస్ ప్లాంటేషన్ అదనంగా ఇంకో 2వేల ఎకరాలకు అనుమతి ఇవ్వాలన్నారు. గోకులం షెడ్లు మరో 2వందలు మంజూరు చేయాలని, రీసర్వేలో జాయింట్ ఎల్.పి.ఎం సమస్యలతో పథకాలు వర్తించక చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.

చంద్రబాబు చిత్రపటానికి నవ ధాన్యాలతో అభిషేకం.గోరు చిక్కుడు పరిశ్రమ స్థలం పరిశీలన రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్న నేపథ్యంలో కనగానపల్లిలో ఒక రైతు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞత తెలియజేస్తూ ఒక వినూత్న కార్యక్రమం చేపట్టారు. తన అరటి తోటలో చంద్ర బాబు చిత్రపటానికి నవధాన్యాలతో అభిషేకం చేసి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి దాదులూరు సమీపంలో గత టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన గోరు చిక్కుడు పరిశ్రమ భవనాల్ని పరిశీలించారు. మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో 5కోట్ల నిధులతో గత టీడీపీ ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టగా ఇంకా అవి అసంపూర్తిగా ఉన్నాయని ఎమ్మెల్యే సునీత కలెక్టర్ కు వివరించారు. దీనిని వ్యవసాయ, మార్కెటింగ్ లేక ఇతర అవసరాలకు ఉపయోగపడే విధంగా చూడాలని ఆమె కలెక్టర్ ను కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు

# కామవరపుకోటలో అన్నదాత సుఖీభవ

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే**
**అన్నదాత సుఖీభవ పథకంలో జిల్లాలో 1,60,968 రైతులకు రూ. 107. 08 కోట్లు అందించాం**
**వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం**
**సాగులో యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాము**
**కామవరపుకోటలో పండుగ వాతావరణంలో జరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**

**ఏలూరు జిల్లా :** అన్నదాతా సుఖీభవ పథకంలో ఏలూరు జిల్లాలోని 1,60,968 రైతులకు రూ. 107. 08 కోట్ల రూపాయలు అందించామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు.కామవరపుకోటలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శనివారం రైతులతో పండగ లాంటి వాతా వరణంలో జరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో చింతల పూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ తో కలిసి పాల్గొని, రైతులకు అన్నదాతా సుఖీభవ పథకంలో రూపక చెక్కును అందజేశారు. ముందుగా కార్యక్రమాన్ని కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ జ్యోతిని వెలిగించి కార్యకమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతీ రైతుని జిల్లాలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో గుర్తించి వారి ఖాతాలలో 7 వేల రూపాయలు చొప్పున అందించడం జరిగిందన్నారు. జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. రైతులకు సబ్సిడీ పై ఎరువులు విత్తనాలు అందిస్తున్నామని, గత రబీ, ఖరీఫ్ సీజన్లో 1088 కోట్ల రూపాయలు విలువైన ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసి, 24 గంటలలోగా రైతుల ఖాతాలకు నగదు జమ చేశామన్నారు. సాగులో యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నామని,జిల్లాలో ఇంతవరకు 50 డ్రోన్లు సబ్సిడీ పై



రైతాంగానికి అందించామన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో 8 మంది రైతులకు డ్రోన్లు అందించామని, అర్హత, ఆసక్తి కలిగిన వారు ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే డ్రోన్లు అందిస్తామన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసా యాన్ని, సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహిస్తున్నామ న్నారు. అర్హత కలిగిన కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు జారీచేసి సాగుకు రుణాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో కోకో రైతుల సమస్యలు పరిష్కరించామన్నారు. చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ రైతాంగ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపథంలో ముందుకు తీసుకువెళుతున్నారన్నారు.తమది రైతు ప్రభుత్వమని, 'రైతే రారాజు' నినాదంతో ముఖ్యమంత్రి రైతాంగ సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలకన్నా అధికంగా చింతలపూడి నియోజక వర్గంలో అన్నదాతా సుఖీభవ పథకం కింద 36 వేల 818 మంది రైతులకు 24. 55 కోట్ల రూపాయలు అందించడం జరిగిందన్నారు. దీనిలో అధికంగా షెడ్యూల్డ్ కులాలకు చెందిన రైతులు ఉన్నారన్నారు. ఆధార్ సీడింగ్ లేకపోవడం వంటి కారణాలతో అర్హత ఉండి అన్నదాతా



సుఖీభవ మంజూరు కానీ రైతులు 155251 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చన్నారు. అన్నదాతా సుఖీభవ పథకంలో సంవత్సరానికి 20 వేల రూపాయలను మూడు విడతలుగా అందించడం జరుగుతుందని, దీనిలో 14 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, 6 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. సూపర్ సిక్స్ కార్యక్రమంలో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా వారణాసి లో పి ఎం కిసాన్ కార్యక్రమాన్ని వారణాసి ప్రారంభించిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్న కార్యక్రమం, ప్రకాశం జిల్లా దర్శి మండలంలో అన్నదాతా సుఖీభవ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పాల్గొన్న కార్యక్రమాల లైవ్ ప్రోగ్రాం లను శాసనసభ్యులు కలెక్టర్ గారి తో పాటు ముఖ్యఅధిదులు, రైతులు తిలకించారు. అనంతరం సభ ఆవరణలో ప్రకృతి వ్యవసాయం లో పండించిన ఆహార ధాన్యాలు, కూరగాయల ప్రదర్శనలు, వ్యవసాయ శాఖ ఏర్పాటుచేసిన సాంప్రదాయ వ్యవసాయ స్టాల్స్ ను కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు మహిళలు యువత మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

# సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే గారికి వినతి పత్రం ఇచ్చిన ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు



**నందికొట్కూరు :** నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య కి అన్నదాత సుఖీభవ కార్య క్రమంలో ఏపీ ప్రకృతి వ్యవసాయం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించిన ఎపి ప్రకృతి వ్యవసాయ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు నిర్మల కోశాధికారి అయ్యా స్వామి ఉపాధ్యక్షులు లలిత పరమేశ్, వివిధ మండలాల నాయకులు. పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని,మా సమస్యల పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు

# ఆగస్టు 3 న జరిగే బహుజనుల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**అనంతపురం :** రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్) రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఇ ఫ్)రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్) మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్( ఆర్ ఈ ఎఫ్) ఆధ్వర్యంలో ఆగస్టు మూడ(3)వ తేదీన అనంతపురంలోని లలిత కళాపరిషత్ నందు బహుజన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం జయప్రదం చేసే కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ, కర్ణాటక మరియు తమిళనాడు రాష్ట్రాల లోని కాంగ్రెస్ బిజెపి తెలుగుదేశం వైయస్సార్ కాంగ్రెస్ జనసేన,టిఆర్ఎస్ భారత చైతన్య యువజన పార్టీల రాష్ట్ర అధ్యక్షులను మరియు ఆ పార్టీలలో ఉన్న ఎస్సీ ఎస్టీ ,బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం జరిగింది.అందులో భాగంగా వివిధ పార్టీలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన ఎంపీలు,మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు జడ్పీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్లు జడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచ్లు, వార్డు మెంబర్లు ఈ కార్యక్రమాన్ని కి ఆహ్వానించడం జరిగింది. బీసీవై పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయుచున్నారని వీరితో పాటు బహుజన ప్రజా ప్రతినిధులు విచ్చేయుచున్నారని వివిధ రాష్ట్రాల్లోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన మేధావులు ప్రొఫెషనల్స్ వివిధ శాఖలలో చెందిన ఉద్యోగ సంఘాలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రజా సంఘాలు కుల సంఘాలు నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులు మీడియా మిత్రులు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్ పి ఎస్ ఆర్ ఇ ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పోతుల నాగరాజు ఆర్ఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ కోరుతున్నాం ఇదే మా ఆహ్వానంగా భావించాలని విన్నపం ఈ కార్యక్రమంలో ఆర్ ఈ ఎఫ్ జాతీయ కన్వీనర్ జీ నాగభూషణం ఆర్ ఇ ఎఫ్ జిల్లా అధ్యక్షులు టి రాజా రమేష్ ఆర్ ఈ ఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్లు ఆర్ మల్లికార్జున మావిటి శ్రీరాములు జి శ్రీనివాసులు ఉమా శంకర్ ఎం ఓబులేసు రామకృష్ణ లక్ష్మీనారాయణ పవన్ కుమార్ బి ఆర్ ఇ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాఘవేంద్రరావు అదనపు ప్రధాన కార్యదర్శి ఆర్ మహేష్ నాయక్ యుగంధర్ హేమంత్ సాయినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బుక్కరాయసముద్రము ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

**బుక్కరాయసముద్రం**

బుక్కరాయ సముద్రము ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను అనంతపురం ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య అనంతపురము ఎన్ఫోర్స్మెంట్ వింగ్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిం టెండెంట్ శ్రీ రామ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాటు సారా స్థావరాలపై దాడులు క్రమంగా నిర్వహిస్తూ సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని, అక్రమ మద్యం రాకుండా అరికట్టాలని, బైండోవర్స్ కంప్లీట్ చేయడంతో పాటు నవోదయం విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో బుక్కరాయసముద్రము ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగ సునీతారాణి మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.



# రెండవ శ్రావణ శనివారం(2వ తేది)శ్రీ ఋషి శృంగ మహాముని శింగనమల చెరువు నిర్మాత శ్రీ రంగరాయ వారి పేరు మీద ప్రతి శనివారము అన్నదాన కార్యక్రమము






**అనంతపురం :** శింగనమల క్రాస్ లో నిర్వహిస్తున్నట్లు జొక్కల రామ్ చరణ్ యాదవ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శింగనమల క్రాస్ లో శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి విగ్రహ ఏర్పాటు కొరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు అలానే ఈ శనివారం అన్నదాన కార్యక్రమం దాతలు శివపురం గ్రామానికి చెందిన పత్రా నాగరాజు, పత్రా రాముడు రాజమ్మ శ్రీకాంత్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.అన్నదానం కార్యక్రమానికి సహకరించిన వారుపెద్ద వెంకటప్ప చిన్న తిరుపతయ్య పత్రా ప్రసాద్ రాజు అయ్యా, శ్రీకాంత్,పత్రా రాజు తిరుమల య్య, బండమీదపల్లి ఆదిరెడ్డి రాజు జెల్లీ రామ్మోహన, నారాయణస్వామి,చిన్న జలాలపురం ఎర్రప్ప, అగ్రహారం గంగరాజు రుషిమయ్య జల్లిచంద్రశేఖర్ నారా స్వామి,నరసింహ,మసూదు బాలకృష్ణ యాదవ్, వేణు, లక్ష్మయ్య, స్వామివారి భక్తులు రైతులు ప్రజలు పత్రికా విలేకరులు,పాల్గొన్నారు


# గార్లదిన్నె మండలంలో ఆటో ప్రమాదాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి

**2రోజులు క్రింద ఆటో కింద పడ్డ 4వ తరగతి చిన్నారి**
**ఆటో క్రింద పడ్డ గమనించని ఆటో డ్రైవర్**

**గార్లదిన్నె :**గార్లదిన్నె మండలంలో ఆటో ప్రమాదాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం సింగనమల సీఐ కౌలుట్లయ్య, ఎస్ఐ మహమ్మద్ గౌస్ లు కలిసి చిన్నపిల్లలు, విద్యార్థులను పాఠశాలలకు తీసుకు వెళ్తున్న వాహనాలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. ఆటోలలో పరిమితికి మించి ఎక్కించుకోకూడదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



# స్టన్నింగ్ నిర్ణయం తీసుకున్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు




ఇస్లామాబాద్ : పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో.. పాకిస్థాన్‌తో తలపడేందుకు ఇండియా నిరాకరించిన విషయం తెలిసిందే. ఆ టోర్నీలో పాకిస్థాన్ చాంపియన్స్ జట్టుతో ఇండియా సెమీస్‌లో ఆడాల్సి ఉంది. కానీ ఇటీవల రెండు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో .. పాక్‌తో ఆడేది లేదని ఇండియా నిష్క్రమించింది. అయితే ప్రైవేటు లీగ్‌ల్లో ఆడే పాకిస్థాన్ జట్లకు తమ దేశం పేరు పెట్టకుండా ఉండేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నిర్ణయించినట్లు తెలుస్తోంది. టెలికామ్ ఏసియా స్పోర్ట్స్ అనే వెబ్‌సైట్‌లో దీనికి సంబంధించిన కథనం వచ్చింది.బ్రిటన్‌లో జరుగుతున్న డబ్ల్యూసీఎల్‌లో వివాదం చెలరేగడం వల్ల.. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆ నిర్ణయం తీసుకున్నది. ప్రైవేటు టోర్నీల్లో ఆడే పాకిస్థాన్ జట్లకు దేశం పేరు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని పీసీబీ యోచిస్తున్నది. బోర్డు డైరెక్టర్లతో జరిగిన చర్చల్లో దీనిపై నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌తో ఆడేందుకు నిరాకరించడం అంటే తమ దేశానికి చెడ్డ పేరు వస్తుందని పీసీబీ బోర్డు అభిప్రాయపడింది. భవిష్యత్తులో ప్రైవేటు లీగ్‌ల్లో ఆడే ఏ సంస్థకైనా దేశం పేరు పెట్టుకునే అనుమతి ఇవ్వబోమని పీసీబీ నిర్ణయించింది. అయితే ఈ ఆదివారం దక్షిణాఫ్రికాతో జరిగే ఫైనల్లో మాత్రం పాకిస్థాన్ లెజండ్స్ జట్టు యధావిధిగా పోటీపడనున్నది. జింబాబ్వే, కెన్యా, అమెరికా లాంటి దేశాల్లో జరుగుతున్న క్రికెట్ పోటీల్లో అనేక సంస్థలు పాకిస్థాన్ పేరు వాడినట్లు రిపోర్టు ఉన్నది. ఒకవేళ ప్రైవేటు సంస్థలు దేశం పేరు వాడితే దానిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు పీసీబీ వార్నింగ్ ఇచ్చింది.

# ధనశ్రీపై చాహల్ సంచలన వ్యాఖ్యలు



భారత క్రికెట్ టీమ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ తన మాజీ భార్య, కొరియోగ్రాఫర్ ధనశ్రీ సంబంధం గురించి ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో మొదటిసారి ఓపెన్‌గా మాట్లాడాడు. ఈ జంట మార్చి 2025లో ముంబై ఫ్యామిలీ కోర్టు నుంచి విడాకులు పొందారు. 2020 డిసెంబర్‌లో వీరిద్దరూ పెళ్లి చేసుకున్నారు. కానీ 2022 జూన్‌లోనే విడిపోయారు.మాట్లాడే సమయంలోచాహల్ ఓ యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ తాను ధనశ్రీతో చాలా కాలంగా మాట్లాడలేదని, టెక్స్ట్ చేయలేదని చెప్పాడు. 2024 టీ20 వరల్డ్ కప్ తర్వాత వీరి మధ్య సంభాషణలు కేవలం అధికారికమైనవి మాత్రమే అయ్యాయట. చాలా రోజుల తర్వాత ఆమెను వీడియో కాల్‌లో చూసినట్లు తెలిపాడు. అది కూడా లాయర్లు మాట్లాడే సమయంలో.ఆ తర్వాత ఎలాంటి మెసేజ్ లేదా కాల్ లేదన్నాడు. విడాకులకు ముందు ఆరు ఏడు నెలలు మేం మాట్లాడుకోలేదు. చాలా ముఖ్యమైన విషయం ఉంటేనే మాట్లాడేవాళ్లం, లేకపోతే ఏమీ లేదు. టీ20 వరల్డ్ కప్ తర్వాత నుంచి అది పూర్తిగా మారిపోయిందని చాహల్ వెల్లడించాడు. కాపాడుకునే అవకాశం ఉందా.విడాకుల గురించి ఎవరు మొదట మాట్లాడారని అడిగితే, చాహల్ ఇలా అన్నాడు. కొన్నిసార్లు ఆమె దాని గురించి మాట్లాడేది. కొన్నిసార్లు నేను. ఒక రోజు ఇద్దరం కలిసి ఆ నిర్ణయం తీసుకున్నాం. సంబంధాన్ని కాపాడుకునే అవకాశం ఉందా అని అడిగితే, లేదు, మేం చాలా ప్రయత్నించాం. నేను నా వంతు పూర్తిగా చేశానని చాహల్ చెప్పాడు.ఈ దశలో చాహల్ తన మానసిక ఆరోగ్య సమస్యల గురించి కూడా ఓపెన్‌గా మాట్లాడాడు. తనపై ఎన్నో పుకార్లు వచ్చినా, తాను ధనశ్రీని ఎప్పుడూ మోసం చేయలేదని స్పష్టం చేశాడు. నేను ఎప్పుడూ ఆమెను చీట్ చేయలేదన్నాడు. అలాంటి పుకార్లు ఎన్ని వచ్చినా అవి నిజం కాదని చాహల్ స్పష్టం చేశాడు.పరిస్థితి వేరేలా ఉండేది.వీరిద్దరూ విడిపోవడం గురించి మొదట ప్రపంచానికి చెప్పకుండా రహస్యంగా ఉంచారు. కానీ, దాన్ని బయటకు చెప్పకూడదని నిర్ణయించుకున్నారు. ఒకవేళ విడాకులు ఆగిపోతే, పరిస్థితి వేరేలా ఉండేది కదా. అందుకే, అంతా ఖరారు అయ్యే వరకు ఏమీ చెప్పకూడదని, సోషల్ మీడియాలో సాధారణ జంటలా కనిపిద్దామని అనుకున్నామని చాహల్ వివరించాడుఈ విడాకులు చాహల్ అభిమానులకు షాక్ ఇచ్చాయి. ఒకప్పుడు సోషల్ మీడియాలో అందమైన జంటగా కనిపించిన వీరు, ఇప్పుడు విడిపోవడం చాలా మందిని ఆలోచనలో పడేసింది. చాహల్ మాత్రం ప్రస్తుతం తన కెరీర్‌పై ఫోకస్ చేస్తూ, ఈ దశను ధైర్యంగా ఎదుర్కొన్నాడు.

# జట్టు నుంచి బుమ్రా విడుదల ప్రకటించిన బీసీసీఐ



లండన్/న్యూఢిల్లీ: పేస్ దళపతి జస్ప్రీత్ బుమ్రాను జాతీయ జట్టునుంచి విడుదలజేశారు. ముందు ప్రకటించినట్టుగా ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీసలో మూడు మ్యాచ్‌లను బుమ్రా ఆడేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు బీసీసీఐ శుక్రవారం వెల్లడించింది. ఈ నేపథ్యంలో బుమ్రా ఆడే తదుపరి అంతర్జాతీయ సిరీస్ ఏదనే చర్చ మొదలైంది. 31 ఏళ్ల బుమ్రా ఇంగ్లండ్‌తో 3 టెస్ట్‌ల్లో 119.4 ఓవర్లు వేసి 14 వికెట్లు సాధించాడు. 'సిరీస్‌లో ఐదో టెస్ట్‌కు జట్టు నుంచి బుమ్రాను విడుదలజేశాం' అని బీసీసీఐ ఆ ప్రకటనలో తెలిపింది. సిరీస్‌లో ఒకటి, మూడవ టెస్ట్‌లలో బుమ్రా ఐదేసి వికెట్లు తీశాడు. మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 100 పరుగుల కుపైగా సమర్పిం చుకున్నాడు. కెరీర్‌లో బుమ్రా ఇంత భారీగా పరుగులు ఇవ్వడం అదే మొదటిసారి కావడం గమనార్హం.ఆసియా కప్‌లో ఆడేనా?: భారత్ ఆడే తర్వాతి సిరీస్ ఆసియా కప్. ఈ టోర్నీ సెప్టెంబరు 9 నుంచి దుబాయ్‌లో జరగనుంది. అయితే ఆసియా కప్ ముగిసిన వారానికే వెస్టిండీస్‌తో భారత్ టెస్ట్ సిరీస ఆడాలి. దాంతో ఆసియా కప్ నుంచి బుమ్రా వైదొలిగినా ఆశ్చర్యం లేదంటున్నారు.

# పచ్చిక పిచ్‌పై పేసర్ల వీరవిహారం




పచ్చికతో కూడిన ఓవల్ పిచ్ పేసర్లకు సహకరిస్తుండటంతో భారత్, ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న ఐదో టెస్టులో రెండో రోజు ఇరుజట్ల బౌలర్లు వికెట్ల పండుగ చేసుకున్నారు. రెండు జట్ల పేసర్లు 15 (భారత్ 9, ఇంగ్లండ్ 6) వికెట్లు పడగొట్టడంతో సిరీస్ విజేతను తేల్చే నిర్ణయాత్మక టెస్టు రసకందాయకంలో పడింది. గిల్ సేన తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌట్ అవగా బదులుగా ఇంగ్లండ్.. 247 రన్స్‌కు కుప్పకూలింది. భారత పేస్ ద్వయం ప్రసిద్ధ్ కృష్ణ (4/62), మహ్మద్ సిరాజ్ (4/86) నిప్పులు చెరిగారు. జాక్ క్రాలీ (57 బంతుల్లో 64, 14 ఫోర్లు) ధనాధన్ ఇన్నింగ్స్ ఆడగా హ్యారీ బ్రూక్ (64 బంతుల్లో 53, 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌కు వచ్చిన టీమ్ఇండియా.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 18 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది. జైస్వాల్ (49 బంతుల్లో 51 నాటౌట్, 7 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధ శతకంతో కదం తొక్కాడు. రాహుల్ (7), సాయి (11) ఔట్ అయ్యారు. భారత ఆధిక్యం 52 పరుగులుగా ఉ ంది.తొలి రోజు తడబడ్డా సాయి, కరుణ్ (57) పోరాటంతో నిలదొక్కుకున్న భారత్.. రెండో రోజు 34 బంతుల్లో మరో 20 పరుగులు జోడించి చివరి నాలుగు వికెట్లు కోల్పోయింది. అట్కిన్సన్ (5/33), టంగ్ (3/57) ధాటికి భారత లోయరార్డర్ నిలువలేకపోయింది. రెండో రోజు టంగ్ తన రెండో ఓవర్లోనే కరుణ్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. ఆ మరుసటి ఓవర్లో అట్కిన్సన్.. వాషింగ్టన్ (26)ను ఔట్ చేశాడు. తన తర్వాతి ఓవర్లో అతడు.. సిరాజ్, ప్రసిద్ధ్‌ను డకౌట్ చేయడంతో భారత ఇన్నింగ్స్ ముగిసింది.నాటు కొట్టుడుతొలి ఇన్నింగ్స్‌ను ఇంగ్లండ్ ఎప్పట్లాగే దూకుడుగా ఆరంభించింది. ఓపెనర్లు క్రాలీ, డకెట్.. బుమ్రా లేని భారత బౌలింగ్ దళాన్ని చెడుగుడు ఆడుకున్నారు. క్రాలీ అయితే బౌండరీలతో విరుచుకుపడటంతో ఒకదశలో ఇంగ్లండ్ రన్‌రేట్ 7దాకా చేరింది. మరో ఎండ్‌లో డకెట్.. ఆకాశ్ దీప్‌ను లక్ష్యంగా చేసుకుని భారీ షాట్లు ఆడాడు. సిరాజ్ కూడా ప్రభావం చూపకపోవడంతో ఇంగ్లండ్ 12 ఓవర్లకే 92/0గా నిలిచింది. అయితే ఆకాశ్.. 13వ ఓవర్లో డకెట్‌ను ఔట్ చేయడంతో గిల్ సేన ఊపిరి పీల్చుకుంది. ఆకాశ్ బౌలింగ్‌లోనే బౌండరీతో క్రాలీ ఈ సిరీస్‌లో మూడో అర్ధ శతకం పూర్తిచేశాడు.ఏం తినొచ్చారో గానీ..భోజన విరామానికి వెళ్లిన భారత పేస్ దళం.. ఏం తినొచ్చిందో గానీ లంచ్ తర్వాత ఇన్నింగ్స్ స్వరూపమే మారిపోయింది. లంచ్ అనంతరం ప్రసిద్ధ్ వేసిన ఇన్నింగ్స్ 22వ ఓవర్లో షాట్ ఆడబోయిన క్రాలీ.. మిడ్‌వికెట్ వద్ద జడేజాకు క్యాచ్ ఇచ్చాడు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో ఇదే కీలకమలుపు. 25వ ఓవర్లో గిల్.. సిరాజ్ చేతికి బంతినివ్వడంతో ఆతిథ్య జట్టు కష్టాలు రెట్టింపయ్యాయి. ఈ హైదరాబాదీ పేసర్ మొదట.. పోప్ (22)ను వికెట్ల ముందు బలిగొనగా కొద్దిసేపటికి జో రూట్ (29)నూ లెగ్‌బిఫోర్‌గా వెనక్కి పంపాడు.అదే ఊపులో బెతెల్ (6)నూ యార్కర్‌తో బోల్తా కొట్టించాడు. 42వ ఓవర్లో ప్రసిద్ధ్.. స్మిత్ (8), ఓవర్టన్ (0)ను ఔట్ చేసి ఇంగ్లండ్ నడ్డివిరిచాడు. అట్కిన్సన్ (11).. ప్రసిద్ధ్ బౌలింగ్‌లోనే ఆకాశ్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఈ క్రమంలో హ్యారీ బ్రూక్ ఒంటరిపోరాటం చేసి ఆతిథ్య జట్టుకు 23 పరుగుల కీలక ఆధిక్యాన్ని కట్టబెట్టాడు. అర్ధశతకం తర్వాత బ్రూక్.. సిరాజ్ వేసిన 52వ ఓవర్లో క్లీన్‌బౌల్డ్ అవడంతో ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌కు తెరపడింది. తొలి ఇన్నింగ్స్‌లో ఫీల్డింగ్ చేస్తూ గాయపడటంతో క్రిస్ వోక్స్ బ్యాటింగ్‌కు రాలేదు. గాయంతో అతడు ఈ మ్యాచ్ మొత్తానికి దూరమయ్యాడు.

# ట్రంప్ పెనాల్టీ హెచ్చరికలతో రష్యా నుంచి చమురు

## దిగుమతి ఆగిందంటూ వార్తలు స్పష్టతనిచ్చిన ప్రభుత్వ వర్గాలు



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలతో రష్యా నుంచి భారత్ ఇంధనాన్ని కొనుగోలు చేయడం లేదంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం లేదని తెలిసిందని, ఇది మంచి నిర్ణయమని అన్నారు. ఈ నేపథ్యంలో దీనిపై ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. ఆ వార్తలను తోసిపుచ్చాయి. భారత చమురు శుద్ధి సంస్థలు రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు శనివారం స్పష్టం చేశాయి. ఇంధన దిగుమతులు మార్కెట్ డైనమిక్స్, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జరుగుతున్నాయని పునరుద్ఘాటించాయి. భారత చమురు సంస్థలు రష్యన్ దిగుమతులను నిలిపివేసినట్లు తమకు ఎలాంటి సమాచారం లేదని స్పష్టం చేశాయి.కాగా, ఉక్రెయిన్‌పై యుద్ధం నేపథ్యంలో రష్యాపై పశ్చిమదేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ మాస్కో నుంచి భారత్ పెద్ద మొత్తంలో చౌక ధరకు చమురు కొనుగోలు చేస్తోంది. దీనిపై పశ్చిమ దేశాలు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. మాస్కోతో వ్యాపారం చేస్తోందన్న కారణం చూపుతూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై పెనాల్టీలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోళ్లను దేశీయ సంస్థలు నిలిపివేశాయంటూభారత్ పెద్ద మొత్తంలో వార్తలు వస్తున్నాయి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ వంటి భారత్‌కు చెందిన ప్రభుత్వ చమురు శుద్ధి సంస్థలుగత వారం రోజులుగా మాస్కో నుంచి చమురు దిగుమతులను నిలిపివేసినట్లు ప్రచారం జరుగుతోంది.భారత్ పెద్ద మొత్తంలో ఈ వార్తలపై అధ్యక్షుడు ట్రంప్‌కూడా స్పందించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి ఇంధనాన్ని ఇండియా కొనుగోలు చేయడం లేదని తెలిసిందని, ఇది మంచి నిర్ణయమని ట్రంప్ అన్నారు. అయితే దీనిపై సమగ్రమైన వివరాలు తెలియదన్నారు. ఇక ముందు రష్యా నుంచి ఇంధనాన్ని ఇండియా దిగుమతి చేసుకోదన్న వార్తలు వినిపించాయని, దాంట్లో ఎంత వాస్తవం ఉందో తనకు తెలియదని, ఒకవేళ అదే నిజమైతే అది మంచి నిర్ణయమని, దీనిపై పునరాలోచన చేస్తామని ట్రంప్ అన్నారు. ఆగస్టు ఒకటో తేదీ నుంచి వివిధ దేశాలపై ట్రంప్ సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ట్రంప్ ఇచ్చిన ఎగ్జిక్యూటివ్ ఆదేశాల ప్రకారం ఇండియాపై 25 శాతం పన్ను పడనున్నది. అయితే రష్యా నుంచి సైనిక వస్తువులు, ఇంధనాన్ని కొనుగోలు చేస్తే భారత్‌పై పెనాల్టీ వేస్తామని ట్రంప్ అన్నారు. కానీ ఎంత పెనాల్టీ కట్టాలన్న దానిపై ఆయన ఏమీ క్లారిటీ ఇవ్వలేదు. ఈ నేపథ్యంలోనే చమురు దిగుమతి ఆగిందంటూ వస్తున్న వార్తలపై ప్రభుత్వ వర్గాలు క్లారిటీ ఇచ్చాయి.


# వృద్ధిరేటుకు ఊచకోతే ట్రంప్

## టారిఫ్‌లతో దేశ జీడీపీ ప్రగతికి బ్రేకులు



న్యూఢిల్లీ, : వాణిజ్య ఒప్పందం కోసం భారత్ మెడలు వంచాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా విధించిన సుంకాలు.. దేశ జీడీపీ ప్రగతికి ప్రతిబంధకాలేనని మెజారిటీ ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. అమెరికాకు ఎగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై 25 శాతం టారిఫ్‌లుంటాయని ట్రంప్ ప్రకటించిన సంగతి విదితమే. అయితే ఈ టారిఫ్‌లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) మొత్తం కొనసాగితే దేశ జీడీపీ ఈసారి 6 శాతం దిగువనే నమోదు కాగలదని ఎక్స్‌పర్ట్స్ అంచనా వేస్తున్నారిప్పుడు. 20 నుంచి 40 బేసిస్ పాయింట్లు దిగజారవచ్చని అంతా అభిప్రాయ పడుతున్నారు. ఏఎన్‌జెడ్ ఎకనామిస్టులు ధీరజ్ నీమ్, సంజయ్ మాథూర్ స్పందిస్తూ.. 'అమెరికా 25 శాతం టారిఫ్‌లు వచ్చే ఏడాది మార్చి 31దాకా అమలైతే భారత జీడీపీ వృద్ధిరేటు 40 బేసిస్ పాయింట్లు క్షీణించవచ్చు' అంటున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం దేశ జీడీపీ 6.1 శాతంగానే ఉంటుందని వారి అంచనా. దీంతో ట్రంప్ టారిఫ్ దెబ్బకు 5.5 శాతం దరిదాపుల్లోకి చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే బార్క్‌లేస్ 30 బేసిస్ పాయింట్లు, నొమురా 20 బేసిస్ పాయింట్లు క్షీణించే వీలుందంటున్నాయి. అలాగే ఫిచ్ రేటింగ్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం భారత జీడీపీ 6.3 శాతంగానే ఉండొచ్చని అంచనా వేసింది. మునుపు 6.4 శాతంగా ఉన్నది. ఇక పెట్టుబడులకూ ఇబ్బందేనని హెచ్‌ఎస్‌బీసీ ఆర్థికవేత్తలు చెప్తున్నారు.మోదీకి మిత్రుడి గట్టి షాక్ అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్.. తనకు గొప్ప మిత్రుడని చెప్పుకుంటూపోయిన ప్రధాని మోదీకి గట్టి షాకే తగిలింది. రష్యాతో స్నేహానికి చెక్ పెట్టకుండా, దానితో వాణిజ్య సంబంధాలను ఇంకా బలపర్చుకుం టున్నందుకుగాను ట్రంప్ ఏకంగా పెనాల్టీలనే విధించారు మరి. నిజానికి నువ్వా-నేనా అన్నట్టు టారిఫ్‌లతో కొట్టుకున్న అమెరికా-చైనాల మధ్య కూడా ఈ జరిమానాలు చోటుచేసుకోలేదు. తన మాట వినడం లేదని చైనాపై టారిఫ్‌లను పెంచారే తప్ప.. ఏనాడూ పెనాల్టీలను మాత్రం ట్రంప్ విధించలేదు. కానీ భారత్‌పై పెనాల్టీలను వేశారు. దీంతో ఇది మోదీ దౌత్య వైఫల్యమేనన్న విమర్శలు అంతటా వినిపిస్తున్నాయిప్పుడు. భారత్‌పై తగ్గేదేలే.భారత్‌సహా 69 దేశాలపై శుక్రవారం ట్రంప్ ప్రతీకార సుంకాలను ప్రకటించారు. ఈ మేరకు వైట్‌హౌజ్ నుంచి ఓ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ విడుదలవగా, ఇందులో భారత్‌పై 25 శాతం టారిఫ్‌ను అలాగే కొనసాగించారు. కానీ, బంగ్లాదేశ్‌పై 35 శాతం నుంచి 20 శాతానికి, పాకిస్తాన్‌పై 29 శాతం నుంచి 19 శాతానికి సుంకాలను ట్రంప్ తగ్గించడం గమనార్హం. ఇక 10 శాతం నుంచి 41 శాతం వరకు ఆయా దేశాలపై టారిఫ్‌లు పడగా.. టాప్-10 దేశాలపై 30 శాతం నుంచి 41 శాతం వరకు సుంకాలున్నాయి. ఈ దేశాల్లో సిరియాపై అత్యధికంగా 41 శాతం ఉంటే.. లావోస్, మయన్మార్‌లపై 40 శాతం, స్విట్జర్లాండ్‌పై 39 శాతం, ఇరాక్, సెర్బియాలపై 35 శాతం, అల్జీరియా, బోస్నియా, లిబియా, దక్షిణాఫ్రికాలపై 30 శాతం చొప్పున టారిఫ్‌లున్నాయి. బ్రెజిల్, బ్రిటన్‌పై 10 శాతం, జపాన్, ఇజ్రాయెల్, ఈయూలపై 15 శాతం చొప్పున ఉన్నాయి.1 కాదు.. 7 నుంచి టారిఫ్‌లతో తారెత్తిస్తున్న ట్రంప్.. వాటి అమలు విషయంలో పొంతన లేని ప్రకటనలు చేస్తున్నారు. ఇప్పటిదాకా ఆగస్టు 1 నుంచి కొత్త టారిఫ్‌లు అమల్లోకి వస్తాయని చెప్పగా.. ఇప్పుడు 7 నుంచి అమలవుతాయంటున్నారు. అయితే ఇది పొడిగింపు కాదని, కొత్త టారిఫ్‌ల వసూలుకు తగ్గట్టుగా కస్టమ్స్ శాఖ సిద్ధం కావడానికి మరింత సమయం ఇస్తున్నామని వైట్‌హౌజ్ వర్గాలు తెలిపాయి. కాగా, శనివారం నుంచి సోమవారం వరకు మూడు రోజులపాటు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ ముంబైలో ఆయా రంగాల ఎగుమతిదారులతో సమావేశం కానున్నారు. వారి ఆందోళనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటారని సమాచారం.

# బంగారం కొనుగోలుదారులకు గుడ్‌న్యూస్



బంగారం కొనుగోలుదారులకు గుడ్‌న్యూస్. వరుస సెషన్‌లో ధరలు దిగి వస్తున్నాయి. స్టాకిస్టుల అమ్మకాల నేపథ్యంలో ధరలు పడిపోతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.400 తగ్గి తులానికి రూ.97,620కి చేరుకుంది. ఇక 22 క్యారెట్ల పసిడి ధర రూ.300 తగ్గి తులానికి రూ. 97,500 పడిపోయింది. అదే సమయంలో వెండి సైతం భారీగా తగ్గుముఖం పట్టింది. కిలోకు రూ.2500 పతనమై.. రూ,1 ,09,500కి చేరిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ధ్రువీకరించింది. అంతర్జాతీ మార్కెట్‌లో బంగారం ప్రస్తుతం ఔన్స్‌కు 3,290 డాలర్ల వద్ద కొనసాగుతున్నది. స్పాట్ గోల్డ్ 0.12శాతం పెరిగి ఔన్స్‌కు 3,294.31 డాలర్లకు చేరుకుంది. ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ వైస్ ప్రెసిడెంట్, పరిశోధన విశ్లేషకుడు జతిన్ త్రివేది మాట్లాడుతూ.. ఈ తగ్గుదల అమెరికా ఫెడరల్ రిజర్వ్ దూకుడు.. సమీప భవిష్యత్తులో వడ్డీ రేట్లను తగ్గించే సూచనలు లేకపోవడం వల్లేనన్నారు. దాంతో బంగారం పెట్టుబడి ఆస్తులపై సెంటిమెంట్ తగ్గిందన్నారు.హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు సౌమిల్ గాంధీ మాట్లాడుతూ వారంలో చివరిరోజున బంగారం ప్రతికూల ధోరణి ఉంటుందని.. వారంలో తగ్గుదలతోనే మార్కెట్ ముగు స్తుందన్నారు. డిమాండ్ తగ్గడం, యూఎస్ డాలర్ రికవరీ కారణంగా ధర తగ్గిందని చెప్పారు. ఈ వారం ఇప్పటి వరకు 2శాతానికి పెరిగి తొమ్మిది వారాల గరిష్టానికి చేరుకుందని పేర్కొన్నారు. సుంకాల అనిశ్చితి కారణంగా మార్కెట్‌లో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌లోని ప్రెషియస్ మెటల్స్ రీసెర్చ్ అనలిస్ట్ మానవ్ మోదీ పేర్కొన్నారు. యూఎస్ వ్యవసాయేతర వేతన డేటాపై పెట్టుబడిదారుల దృష్టి కేంద్రీకరిం చడంతోపాటు సెంట్రల్ బ్యాంకు వడ్డీ రేట్లను 4.25శాతం నుంచి 4.50శాతం పరిధిలోనే కొనసాగించనుందనే అంచనాలున్నాన్నారు. ఫెడ్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ వ్యాఖ్యలు సైతం సెప్టెంబర్‌లో వడ్డీ రేట్లను తగ్గింపు ఆశలుపై నీళ్లు చల్లినట్లంఋయింది. మార్కెట్‌పై అమెరికా వ్యవసాయేతర డేటా, సుంకాల సంబంధిత నిర్ణయాలపై దృష్టి సారిస్తుందని ఆయన పేర్కొన్నారు.




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com